తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల   కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం
11 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** సమానత్వానికి, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక యోధుడు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఆదేశాల మేరకు, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తోలి కలిసి,చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదల భూముల కోసం, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలులకు నాల్గవ సంతానంగా జన్మించారని, 1940-44 మధ్య కాలంలో విశ్నూర్ దేశ్ముఖ్ ,రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి తెలంగాణ రైతాంగ పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## విధులకు దీర్ఘకాలంగా గైర్హాజరైన ఉద్యోగిపై చర్యలు- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) : కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.చిరంజీవి 01.02.2025 నుండి ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో, ఆయనపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత ఉద్యోగి దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న విషయాన్ని కమాన్‌పూర్ మండల తహసీల్దార్ 25.04.2026న నివేదించారని తెలిపారు.అనధికారిక గైర్హాజరుపై వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించేందుకు కె.చిరంజీవి నిరాకరించడంతో పాటు, ఫోన్ ద్వారా సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలకు కూడా స్పందించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉద్యోగిపై తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నివేదించినట్లు తెలిపారు.తదనంతరం 02.05.2026న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా కె. చిరంజీవిని సర్వీసు నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని సంబంధిత నిబంధనల ప్రకారం కె. చిరంజీవిపై "సర్వీసు నుండి తొలగింపు శిక్ష విధించేందుకు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ప్రతిపాదిత శిక్షను ఎందుకు విధించకూడదో, అందుకు గల సరైన, సముచితమైన కారణాలతో కూడిన లిఖితపూర్వక వివరణను షోకాజ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 15 రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత ఉద్యోగిని కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గడువులోగా ఎటువంటి వివరణ సమర్పించని పక్షంలో, సంబంధిత ఉద్యోగికి సమర్పించేందుకు ఎటువంటి వివరణ లేదని భావించి, రికార్డులో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని నిబంధనల ప్రకారం ప్రతిపాదిత శిక్షను విధించేందుకు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు.



## గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

### కందకుర్తి, యంచ పుష్కర ఘాట్ల వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం జిల్లాలోని వివిధ పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ల వద్ద సదుపాయాల కల్పన కోసం అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. త్రివేణి సంగమ ప్రాంతం అయిన రెంజల్ మండలం కందకుర్తి వద్ద, నవీపేట మండలం యంచ వద్ద గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శంకుస్థాపనలు చేశారు. కందకుర్తి వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ. 6.05 కోట్ల అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ నిర్మాణానికి, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రూ.3.90 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలకు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 5.00 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా యంచ వద్ద రూ. 2.15 కోట్ల నిధులతో పుష్కర ఘాట్, రూ. 70 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అట్టహాసంగా **మిగతా 12లో**

## తవ్వేశారు... వదిలేశారు

- ◆అసంపూర్తిగా మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు
- ◆వాహన దారులకు బాటసారులకు తీవ్ర ఇక్కట్లు



**వెల్గటూర్,సెప్టెంబర్ (జనంసాక్షి):** వెల్గటూర్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో వాహన దారులకు,కాలి నడకన వెళ్ళే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులను నత్త నడకన కొనసాగిస్తూ కొన్ని చోట్ల మట్టి పూడ్చి మరికొన్ని చోట్ల వదిలేశారు చినుకు పడితే చిత్తడిగా మారుతున్న దారి మరింత ఇబ్బందికరంగా పరిణమిస్తుంది.. రాత్రి వేళల్లో పిల్లలు వృద్దులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి పెల్లలు,రాళ్ల తోరహదారి చిన్న గా మారడంతో స్కూల్ బస్ రాక పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

### వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, భద్రతా ప్రమాణాలతో నిర్వహించుకోవాలి: హుజురాబాద్ ఏసిపి మాధవి



**శంకరపట్నం సెప్టెంబర్ 10 జనంసాక్షి** హుజురాబాద్ డివిజన్ పరిధిలో వినాయక చవితి-నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని హుజురాబాద్ ఏసీపీ వి. మాధవి గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. శంకరపట్నం మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. మండపాల ఏర్పాటుకు ముందు పోలీస్ శాఖ అధికారిక పోర్టల్‌లో గణేష్ ఇంటిమేషన్ ఫామ్ ద్వారా మండపం, నిర్వాహకులు, విగ్రహం, ఊరేగింపు మార్గం, నిమజ్జనం తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.మండపాల వద్ద విద్యుత్, అగ్ని ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి స్వచ్ఛంద సేవకులను నియమించాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్ల వినియోగాన్ని పూర్తిగా నివారించాలన్నారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ప్రమాదకర విన్యాసాలు చేయడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం సమయంలో పోలీసులు సూచించిన మార్గం, సమయం, ప్రదేశాన్ని తప్పనిసరిగా పాటించాలని, పిల్లలు, మహిళలు, వృద్ధులు, ఈత రాని వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, మత విద్వేషాలకు దారితీసే పోస్టులు, వీడియోలు ప్రచారం చేయవద్దన్నారు. సమావేశంలో హుజురాబాద్ రూరల్ సీఐ వి. శ్రీనివాస్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అత్యవసర సమయంలో 112కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అల్లీ పూర్ విద్యార్థినిలు ఎంపిక





**రాయికల్ సెప్టెంబర్ 10జనం సాక్షి :**ఈ నెల 11,12 తేదీలలో కరీంనగర్ లోని ఆల్ఫోర్ జూనియర్ కళాశాలలో యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు జిల్లా పరిషత్ అల్లిపూర్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న ఎస్.వేదశ్రీ,ఎష్ట్ర. ఆశ్రిత లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ పి డి క్రిష్ణ ప్రసాద్ తెలిపారు.ఎంపికైన విద్యార్థినులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాద్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## యువజన సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత



**గన్నేరువరం,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**గన్నేరువరం యువజన సంఘాల ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్ కి వినతిపత్రం సమర్పించారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న రోడ్డు గుంతలు పడి అధ్వానంగా ఉందని వినాయక చవితికి ప్రతిమలను వివిధ గ్రామాలకు తరలించేందుకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన గుంతలు పూడ్చి తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు కూడా తెలియజేసి వెంటనే పనులు పూర్తి చేయాలని యువజన సంఘాల నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు కాల్వ నాగరాజు,సందవేణి ప్రశాంత్, మచ్చ సాయి కృష్ణ, గంట గౌతమ్, యువకులు ఉన్నారు.

## హన్మజీపల్లి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**గన్నేరువరం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని హన్మజీపల్లి గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. శ్రీహనుమాన్ రెడ్డి సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రెడ్డి సంఘం అధ్యక్షునిగా నందికొండ స్వామి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కాంతల సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అన్మాసుల రవీందర్ రెడ్డి, కోశాధికారిగా రామంచ రాజిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ లింగాల మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా అన్మాసుల చంద్రారెడ్డి, అన్మాసుల రాంరెడ్డి,ఎడ్ల తిరుపతి ,లింగాల నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నందికొండ స్వామి రెడ్డి మాట్లాడుతూ.. సంఘాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని, యువత, పెద్దలు ఐక్యంగా పని చేస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

# పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ 48వ వర్ధంతి ఘనంగా నిర్వహణ




**యైటింక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** :అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను స్మరించుకుంటూ ఆమె 48వ వర్ధంతి కార్యక్రమాన్ని 8వ కాలనీలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, సంఘం ప్రతినిధులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భూమి, హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంచర్ల రాజేశం, ముఖ్య సలహాదారు గుండ్రాతి మల్లయ్య, పైండ్ల రాజయ్య, రాపల్లి రాయమల్లు, ముత్యాల బాలయ్య, ఓరుగంటి శ్రీనివాస్ బొడ్డుపల్లి సమ్మయ్య, రాపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిన రోజు సెప్టెంబర్ 17 అని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను అధికారికంగా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు.మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17న మువ్వన్నెల జెండా ఆవిష్కరణ.విమోచన పోరాట అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అధికారిక కార్యక్రమాలు చేపట్టడం.యువతకు తెలంగాణ విమోచన చరిత్రను తెలియజేసేవిధం గావిద్యాసంస్థల్లోప్రత్యేకకార్యక్రమాల.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్,ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్ ఉప సర్పంచ్ లు కోలా కృష్ణా, దగ్గు నవీన్ ఉపాధ్యక్షులు తిరుపతి,చికోటి మహేష్,కాసోడి రమేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, కుడుకల జనార్ధన్,మహేష్,శక్తి కేంద్ర ఇంచార్జి లు గూడా బాల్ రెడ్డి,కట్కం మహేష్,మీస స్వామి,కాసరపు రవి,మామిండ్లభిక్షపతి,హార్షవర్ధన్,బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం



ముస్తాబాద్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)మండల అభివృద్ధి అధికారి లచ్చులు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మండల అభివృద్ధి అధికారి లచ్చులు అన్నారు. మండలంలోని సమస్యలపై సర్వసభ్య సమావేశం చర్చించింది మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి లచ్చులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మండల సమావేశంలో సర్పంచుల వినతి తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్లు వివిధ శాఖల అధికారులను కోరారు. ప్రభుత్వ దవఖానలో గోలీల కొరత , సామాన్య ప్రజలు ప్రభుత్వ దవఖానకు వస్తే సరైన ట్రీట్మెంట్ ఇవ్వలేక మందుల కొరత ఉందని సమాధానం చెప్పడం మండలంలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచులు కోరారు. మహిళ సంఘం భవనం కొన్ని గ్రామాలలో పూర్తి చేసుకోవడం జరిగింది. నిధులు విడుదల చేసిన ఆదుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ నిర్లక్ష్యం వలన బిల్లులు ఇవ్వలేకపోతున్నారు. సర్పంచులు ఆరోపణ చేశారు. గ్రామాలలో పరిశీలించి సహకరించాలని ఈ ఈ గారిని కోరారు. గూడూరు సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పటికీ మూడు మీటింగులు పూర్తి చేసుకున్న సమస్యలకు మాత్రం పరిష్కారం చూపడం లేదు అధికారులు గూడూరుకు ఇంతవరకు ఆర్టీసీ బస్సు రాలేక పోతుంది కెనాల్ పై నూతన బిర్జుని ఏర్పాటు చేయాలని అధికారం కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఇప్పటివరకు గ్రామాలలో తిరగకపోవ డం సమస్యలను పరిష్కరించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. గ్రామ సర్పంచులు. వెంకటరావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు టీచర్ ఉన్నారు. ఇంకొక టీచర్ ను ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచి దశరథ రావు కోరారు. ప్రభుత్వ అధికారలు నీటి సమస్య, కరెంటు 24 గంటలు కరెంటు అందించాలి. కానీ రోజుకు ఐదు గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారు. దీనివల్ల గ్రామాలలో వ్యవసాయ రంగానికి గ్రామాలలో మంచినీటి సమస్య కొరతా ఏర్పడుతుంది వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముస్తాబాద్ పోతుగల్, గూడూర్, రైతులు ఎగువ మానేరు పై ఆధారపడి బోరు, బావులు, లేని రైతులు వ్యవసాయం చేసుకోవడం జరిగింది దాదాపు 50 ఎకరాల పైన రైతులు నాటులు వేసుకోవడం జరిగింది మానేరు కాలువల ద్వారా నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి వెంటనే కనీసం వారానికి మూడు రోజులన్న మానేరు ద్వారా అందించాలి 19 ,20, 21 తూము పక్క పొంటున్నటువంటి రైతులు కాలువలను కబ్జా చేస్తున్నారు. కొంతమంది రైతులు గ్రామ శివారు హద్దులను కూడా తొలగించడం జరిగింది. రెవెన్యూ అధికారులు నిమ్మకు నేరే తినుట ఎవరిస్తున్నారని సర్పంచులు మండిపడ్డారు. వెంటనే రైతులకు ఉన్నటువంటి హద్దులు ఏర్పాటు చేసి రైతులకు పొలాల చివరి వరకు దారి చూపించాలని రైతులు పక్షాన ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆత్మ చైర్మన్ కొండం రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, డిపిటీ తాసిల్దార్ అపర్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ అధికారులు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో హమారా ప్రసాద్ పైన పిర్యాదు




**ఎల్లారెడ్డి( జనం సాక్షి )సెప్టెంబర్ 09:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను కించ పరుస్తూ “అంబేద్కర్ కల్పిత నాయకుడు” అని రాజ్యాంగ రచన అంబేద్కర్ చేయలేదని ఒక వేళ ఇప్పుడు అంబేద్కర్ బ్రతికి ఉంటే మహాత్మా గాందిని గాడ్సేకాల్చి చంపినట్లు అంబేద్కర్ ను నేను కాల్చి చంపేవాడిని అని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ భారత రాజ్యాంగ న్ని కించపరుస్తూ భారత దేశ ప్రజలకు కులం మతం జాతుల మధ్య చిచ్చు పెట్టి రెచ్చే గొట్టేల శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరుస్తూ మాట్లాడిన హమార ప్రసాద్ అలియాస్ నాగులపురం వరప్రసాద్ అనే వ్యక్తి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ పైన హమార ప్రసాద్ రాసిన పుస్తకం ప్రచురణ ఆవిష్కరణ కాకుండా పుస్తకం రద్దు చేయాలని పోలీస్ స్టేషన్ లో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అట్కరి బబ్లు డివిజన్ అధ్యక్షులు మల్లు సాయిబాబా ఉపాధ్యక్షులు డా,సాయిలు కోశాధికారి రోడ్డ సాయిబాబా మండల అధ్యక్షులు అమృతరావు ప్రధాన కార్యదర్శి కుసులకంటి, సాయిలు ఉపాధ్యక్షులు బి.గౌతమ్, చిరంజీవులు, ఏల్లు బాబు,సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటివేషన్ స్పీకర్ రఘు మాట్లాడుతూ... విద్యార్థులు మత్తు పదార్థాల కు అలవాటు కావద్దని, మత్తుకు బానిస అయిన వ్యక్తితో పాటు కుటుంబం కూడా నాశనం అవుతుందని తెలిపారు. చెడు వ్యసనాలు కలిగిన వ్యక్తులతో స్నేహం చేయవద్దని సూచించారు. ఎస్ఐ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... మత్తు పదార్థాలు సరఫరా చేయడం, స్వీకరించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. గంజాయి పండించిన, సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు స్వీకరిస్తున్నట్లు, గంజాయి పండిస్తున్నట్లు, సరఫరా చేస్తున్నట్టు తెలిస్తే తమకు తెలియజేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు కమల మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటు అనేది మనకు, మన కుటుంబానికి, సమాజానికి మంచిది కాదని సూచించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లోఎస్ఐ అరుణ్ కుమార్, సిబ్బంది, సుదర్శన్ రెడ్డి, నాగనాథ్, తదితరులు ఉన్నారు.

# 22ఏ భూముల జాబితాలో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి



**గన్నేరువరం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో చోటుచేసుకున్నట్లు వస్తున్న తప్పిదాలు,అక్రమ చేర్పులు,రికార్డుల మార్పులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని బిజేవైయం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ డిమాండ్ చేసారు. గురు వారం బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బిజేవైయం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ మాట్లాడుతూ.. 22ఏ జాబితాలో ప్రైవేటు,పట్టా భూములు సైతం చేరడం తో రైతులు,భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తమ భూములు ఏ ప్రాతిపదికన 22ఏలో చేర్చారు ,ఎప్పుడు చేర్చారు,ఎవరి ఆదేశాలతో చేర్చారు, తరువాత ఏ కారణాలతో తొలగించారు అనే వివరాలను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రతి జిల్లా, మండలం ,గ్రామం,సర్వే నంబర్ వారీగా 22ఏ జాబితాను పూర్తిస్థాయిలో పరిశీలించి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న జాబితాతో పాటు తరువాత కాలంలో కొత్తగా చేర్చిన భూములు, తొలగించిన భూములు, అందుకు సంబంధించిన ఉత్తర్వులు,అధికారుల వివరాలను బహిర్గతం చేయాలని అన్నారు.బిజేపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు,దేవాదాయ భూములు,వక్ఫ్ భూములు, అటవీ భూములు, చెరువులు,శిఖం భూములు,కోర్టు వివాదాల్లో ఉన్న భూములతో పాటు ప్రైవేటు పట్టా భూములు 22ఏలో ఏ విధంగా నమోదయ్యాయో స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రైవేటు భూములు 22ఏ జాబితాలోకి ఎలా వచ్చాయనే అంశంపై ప్రత్యేకం గా విచారణ జరపాలని వారు అన్నారు. చట్టబద్ధమైన హక్కులు, పట్టాదారు పత్రాలు ఉన్నప్ప టికీ భూములు నిషేధిత జాబితాలో చేరితే సంబంధిత భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పాటు విక్రయాలు,బ్యాంకు రుణాలు వంటి లావాదేవీలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు . రెవెన్యూ శాఖ పరిధిలో చోటుచేసుకున్న భూ రికార్డుల సమస్యలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధ్యత తీసుకోవాలని ,ప్రభుత్వం ఈ వ్యవహారంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మంత్రి కుటుంబానికి చెందిన సంస్థలు ,రియల్ ఎస్టేట్ సంస్థల మధ్య ఆస్తుల బదిలీకి సంబంధించి వస్తున్న ఆరోపణలపై కూడా అధికారిక రికార్డులు, లావాదేవీల వివరాలను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. 22ఏ జాబితా సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకుని రైతులకు,భూ యజమానులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, బండి తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు మచ్చ సాయికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, మండల కార్యదర్శి సిహెచ్ చంద్రయ్య, కోశాధికారి బద్దం అనంతరెడ్డి,కార్యవర్గ సభ్యులు గూడూరి జగన్, జీల ఎల్లయ్య,బూత్ అధ్యక్షులు దానవేణి ప్రశాంత్, చొక్కాల లక్ష్మయ్య, రామకృష్ణ రెడ్డి,నాయకులు సందవేణి ప్రశాంత్ యాదవ్,బద్దం రాజిరెడ్డి, మద్దూరి మహేష్, మల్ల మహేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇంటి ముట్టడి యత్నం బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 10(జనంసాక్షి** )ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంద్ర చందన్, గుంటి మధులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.విద్యార్థులు, ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా నిరసనలకు ముందే అరెస్టులు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజలు, విద్యార్థులు తమ హక్కుల కోసం చేసే పోరాటాన్ని అణచలేరని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు

## నిరుద్యోగుల పక్షాన కొట్లాడితే అక్రమ అరెస్టులా



**ముస్తాబాద్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**నిరుద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా వారికి మద్దతుగా పోరాటం చేస్తున్నందుకు వారికి అండగా నిలుస్తున్నము అని అక్కసుతో రాష్ట్ర ప్రభుత్వం చేసేట్వంటి అక్రమ అరెస్ట్ లను కండిస్తున్నాం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటించే వరకు వారి పక్షాన మా పోరాటం ఆగదు అందులో భాగంగా ఈరోజు ముస్తాబాద్ లో బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు ఎండి నవాజ్, ప్రశాంత్‌లను ఉదయం ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.మా పోరాటాన్ని అరెస్టులతో ఆపలేరు.నిరుద్యోగుల కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అన్నారు

## ఖాసీంపేట లో ఘనంగా చాకలి ఐలమ్మ 42వ వర్ధంతి వేడుకలు



**గన్నేరువరం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చిట్యాల చాకలి ఐలమ్మ 42వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమం లో వార్డు సభ్యులు, రజక సంఘం అధ్యక్షులు గంగిపల్లి ముత్తయ్య, ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్, ఓరగంటి సంపత్, రాజేందర్, రవీందర్,మునిగంటి సంతోష్, మునుగంటి ప్రవీణ్, మునిగంటి సంతోష్, మునిగంటి శేఖర్,మునిగంటి వెంకటేష్, మునిగంటి నవీన్, గంగిపల్లి శీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్ మాట్లాడుతూ... రైతులు నూనె గింజ పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. పంట నమోదు, పంట బోనస్‌పై సూచనలు చేశారు. సేంద్రీయ వ్యవసాయం, ఫెర్టిలైజర్ యాప్ సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, ఏఈఓ స్వాతి, రోజా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పాక్స్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలి



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 10జనంసాక్షి** ఇల్లంతకుంట పాక్స్ లోని 12 నామినేటెడ్ పదవుల్లో మాదిగలు, ఇతర కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్ అన్నారు. గురువారం ఇల్లంతకుంట వైశ్యభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా నిష్పత్తి ప్రకారం నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14న పాక్స్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. డిమాండ్లు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 27న ఇల్లంతకుంటలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగల మహాసభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గుండ్రెడ్డి రాజు మాదిగ, పాక్స్ మాజీ డైరెక్టర్ పసుల నరేష్ కుమార్, దమ్మని మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం గన్నేరువరం మండల అధ్యక్షునిగా మచ్చ సాయి కృష్ణ



**గన్నేరువరం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**గన్నేరువరం మండల బీజేవైఎం అధ్యక్షునిగా మచ్చ సాయి కృష్ణ నియామకమయ్యారు. గురువారం బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, గన్నేరువరం మండల కేంద్రంలో మచ్చ సాయి కృష్ణకు నియామక పత్రం అందజేశారు. తన నియమాకానికి సహకరించిన బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, భాజపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా మచ్చ సాయికృష్ణ మాట్లాడుతూ దేశభక్తి, జాతీయత భావం పట్ల యువతను చైతన్యవంతం చేస్తూ యువతలో జాతీయభావాలను నింపే దిశగా నిరంతరం కృషి చేస్తానని పార్టీని బూత్ స్థాయి నుండి యువతను జోడించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గురుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, భాజపా సీనియర్ నాయకులు ఏలేటి చంద్ర రెడ్డి, పుల్లెల జగన్,కుర్ర హరీష్, తదితరులు ఉన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు




**కరీంనగర్‌కల్చరల్,సెప్టెంబర్10(జనంసాక్షి)**ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాంశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలంగాణ భాష, యాస, సాహిత్యం, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించే ఉద్దేశంతో వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వేడుకల్లో భాగంగా తెలంగాణ భాషా ప్రాముఖ్యత అనేఅంశం పై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ భాష ప్రత్యేకత, యాస, సంస్కృతి, సంప్రదాయాలపై తమ అభిప్రాయాలను రచనల రూపంలో వ్యక్తపరిచారు. పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమానికి ప్రముఖ తెలుగు రచయిత, అధ్యాపకులు, పరిశోధకులు డా. మచ్చ హరిదాసు, ప్రముఖ కవి, కథారచయిత, సాహితీవేత్త, విమర్శకులు దాస్యం సేనాధిపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు తెలంగాణ కవులు, కళాకారుల వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నృత్యాలు, ఉపన్యాసాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా గ్రాంధిక భాష -- వ్యావహారిక భాష -- మన యాస అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా డా. మచ్చ హరిదాసు మాట్లాడుతూ తెలంగాణ భాషకు, యాసకు, సంస్కృతికి ప్రత్యేకమైన చరిత్ర, వైభవం ఉందన్నారు. దాస్యం సేనాధిపతి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు రచనల్లో సామాజిక స్పృహ, మానవత్వం, ప్రజల పట్ల ప్రేమ స్పష్టంగా ప్రతిబింబిస్తాయని తెలిపారు .కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతల పై సబ్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ నాయకుల ధర్నా



**రుద్రంగి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా నిరంతరం కరెంట్ కోతలు ఏర్పడుతుండడాన్ని నిరసిస్తూ రైతులు, బీఆర్ఎస్ నాయకులు బుధవారం సబ్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తరచూ కరెంట్ కోతలు రావడం వల్ల బోరు మోటార్లు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ లేక పంటలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. నాణ్యమైన కరెంట్ ను 24 గంటలు ఇస్తున్నామని అధికారులు, కాంగ్రెస్ నాయకులు చెప్పడమే తప్ప ఆచరణలో ఏమీ లేదని విమర్శించారు.ఎమ్మెల్యే సొంత గ్రామంలోనే ఇలాంటి కోతలు ఉంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చి రైతులను, వ్యవసాయాన్ని ఆదుకున్నారని గుర్తు చేశారు. గతంలో ఇదే సబ్ స్టేషన్ ద్వారా 24 గంటల కరెంట్ ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం కోటి రూపాయలతో మరమ్మతులు చేసిన తర్వాత కూడా కోతలు రావడం విడ్డూరంగా ఉందన్నారు.కరెంట్ ఇవ్వలేమని ముందే చెబితే పంటలే వేసేవాళ్ళం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ ఫోన్ చేసినా విద్యుత్ అధికారులు స్పందించడం లేదని, అధికారులే స్పందించనప్పుడు సామాన్య రైతుల పరిస్థితి ఏంటని నిలదీశారు.ఇదే పరిస్థితి కొనసాగితే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఐలమ్మ స్ఫూర్తి ప్రజలకు ఆదర్శం



హుజురాబాద్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి ): వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని కొనియాడారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయి కృష్ణ అధ్యక్షతన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, పట్టణ సీఐ కరుణాకర్ హాజరై రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస్ తో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన ఘనత వీరనారి చాకలి ఐలమ్మకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిన నిప్పుకణికగా చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యం, పోరాట పటిమ, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఐలమ్మ పోరాటం చరిత్రలో చిరస్థానం దొరల పెత్తనం, వెట్టిచాకిరీ, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఐలమ్మ అన్యాయాన్ని ఎదిరించి, తన హక్కుల కోసం వెనుకడుగు వేయకుండా పోరాడిన ధీరవనిత అని గుర్తుచేశారు.ఐలమ్మ చూపిన తెగువ వల్ల అణగారిన ప్రజల్లో హక్కుల కోసం పోరాడాలనే చైతన్యం పెరిగిందని అన్నారు. ఆమె జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకొని, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఐలమ్మ ఆశయాలను కొనసాగించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఐలమ్మ వంటి వీరనారుల పోరాట చరిత్ర స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోయాల్కర్ భారతి, సొల్లు సునీత, వెంకన్న, రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సారయ్య, నల్ల బాలరాజు, కొలిపాక శంకర్, సుంకరి రాజమౌళి, కొలిపాక పోచయ్య, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక రవి, నాగవెల్లి రాజు,ప్రజా సంఘాల నాయకులు, జనార్ధన్, తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, వేల్పుల ప్రభాకర్, రత్నం, కొలిపాక సమ్మయ్య, సొల్లు బాబు, చిలకమర్రి శ్రీనివాస్, కొండపాక పవన్ కుమార్, కే క్రాంతి కుమార్, కొలిపాక రంగయ్య, సైదాపూర్ మాజీ ఎంపీపీ వెంకట్రాజం, నాయకులు, యువజన సంఘం ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యావంతులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కాళోజీ జయంతి




**గోదావరిఖని, జనంసాక్షి** :ప్రజా కవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలుగు విభాగం వారు తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ ప్రజల ప్రత్యేక గుర్తింపుకు ప్రతీకలని అన్నారు. తెలంగాణ భాషలోని మాధుర్యాన్ని, ప్రత్యేకతను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, భావితరాలకు మన భాషా సంస్కృతిని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ భాషకు గొప్ప చారిత్రక, సాహిత్య నేపథ్యం ఉందని అన్నారు. తెలంగాణ యాసలోని పదాలు, పలుకుబడులు, సామెతలు, జానపద సాహిత్యం మన సంస్కృతికి అద్దం పడతాయని తెలిపారు. తెలంగాణ భాషను కేవలం యాసగా కాకుండా, మన జీవన విధానాన్ని ప్రతిబింబించే సజీవ భాషగా భావించి గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ ఫాకల్టీ అసోసియేట్ ప్రొఫెసర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తెలంగాణ భాష మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. మనం రోజువారీ జీవితంలో మాట్లాడే తెలంగాణ పదాలను, జానపద గేయాలను, సామెతలను, సాహిత్య సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలుగు విభాగం అధ్యాపకులు డా. కావటి సతీష్ , సముద్రాల సమతా మాట్లాడుతూ విద్యార్థులు తమ మాతృభాషపై గర్వం కలిగి ఉండాలని, తెలంగాణ భాషా సంస్కృతిని భావితరాలకు పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రసంగాలు, కవితలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో తెలంగాణ భాష పట్ల అభిమానం, గౌరవం పెంపొందించేలా సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్తపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**కొత్తపల్లి సెప్టెంబర్ 10( జనం సాక్షి)**నగరంలోని కొత్తపల్లి చెరువు వినాయక నిమజ్జన ప్రాంగణాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు క్షేత్రస్థాయిలో సందర్శించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో గణేష్ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపల్లి చెరువు గణేష్ నిమజ్జన కేంద్రం వద్ద చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, వైభవంగా జరిగేలా నగర పాలక సంస్థ తరపున అన్ని రకాల ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రదేశంలో నిరంతర విద్యుత్ వెలుగులు (లైటింగ్), భక్తులకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం కల్పించాలి. ప్రాంగణమంతా పరిశుభ్రత పాటిస్తూ ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశమున్నందున పోలీస్, మున్సిపల్, విద్యుత్ తదితర అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల భద్రత, భక్తుల సౌకర్యార్థం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ఎలాంటి చిన్నపాటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ వాసాల రమేష్,మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# రవీందర్ కుటుంబానికి కానిస్టేబుల్ బ్యాచ్ తరపున రూ.లక్ష నగదు అందజేత

**చిగురుమామిడిసెప్టెంబర్ 10(జనంసాక్షి)**:గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు చిగురుమామిడి మాజీజడ్పీటీసీ సభ్యుడు గీకురు రవీందర్ కుటుంబానికి ఆయన సహచర 1996 కానిస్టేబుల్ బ్యాచ్ మిత్రులు అండగా నిలిచారు. గురువారం రవీందర్ స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, రవీందర్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రవీందర్ కూతుళ్లకు అక్షరాలా ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్యాచ్ ప్రతినిధులు మాట్లాడుతూ 1996సంవత్సరంలో కానిస్టేబుల్గా గీకురు రవీందర్ తమతోపాటు విధుల్లో చేరారని గుర్తుచేసుకున్నారు. ట్రైనింగ్ సెంటర్ నుంచే ఆయన అద్భుతమైన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి ,మొత్తం బృందానికి నాయకత్వం వహించారని కొనియాడారు. సిరిసిల్లలో పోలీస్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం ,తెలం గాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా,ప్రజాసేవ చేయాల నే బలమైన సంకల్పంతో తన ఉద్యోగానికి రాజీనా మా చేశారని తెలిపారు. ఆ తర్వాత రాజకీ యాల్లోకి ప్రవేశించి చిగురుమామిడి మండలంలో రెండు సార్లు సర్పంచ్గా ,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా, చిగురుమామిడి జడ్పీటీసీగా ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు .రవీందర్ హఠాన్మరణం తమకు,ఆయన కుటుం బానికి, చిగురుమామిడి మండల ప్రజలకు తీరని లోటని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గతంలో రవీందర్ ప్రోద్బలంతోనే తామంతా ఒక సంఘంగా ఏర్పడి, ప్రతి నెలా కొంత మొత్తాన్ని పొదుపు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఆ నిధి నుంచే ఈరోజు రవీందర్ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా రవీందర్ ఇద్దరు పిల్లల చదువు, భవిష్యత్తు విషయాల్లో తమ బ్యాచ్ తరపున ఎలాంటి సహాయం చేయడానికైనా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్నేహితులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వావిలాల మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి చెరుకు చిన్న సమ్మయ్య,గుండా కృష్ణకుమార్ గౌడ్, పుప్పాల రెడ్డి, ముత్యాల బ్రహ్మయ్య, కాంతారావు,సదాచారి, తదితర బ్యాచ్ సభ్యులు పాల్గొన్నారు.




## చదువుకున్న బడికి పూర్వ విద్యార్థుల క్రీడా కానుక



**సిరికొండ , సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**: న్యావనంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000--2001 పదో తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు సేవా భావాన్ని చాటుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు సుమారు రూ.30 వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ పెంపొందించేందుకు తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తాము చదువుకున్న పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత విద్యార్థులకు ఉపయోగపడే విధంగా క్రీడా దుస్తులు అందించడం పట్ల పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు, న్యావనంది, రావుట్ల గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు అందించిన సహకారాన్ని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎంపిక



సిరికొండ సెప్టెంబర్ 10(జనం సాక్షి )తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంలో ఈ నెల 12 నుండి 14 వరకు (శుక్రవారం నుండి ఆదివారం వరకు) జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్-15) సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, నిరంతర సాధన వల్ల నైపుణ్యాలు మెరుగుపడతాయని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్,అనికేత్,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి



**సిరికొండ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో గురువారం ఐలమ్మ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా యువజన కమిటీ ప్రధాన కార్యదర్శి బండి నరేష్, కొండూరు రజక సంఘం సభ్యులు రాము, చిన్న గంగాధర్, శ్రీకాంత్, నితిన్, సాయి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా అధికారులు పనిచేయాలి



రుద్రంగి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)రుద్రంగి మండల లోని రైతు వేదికలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా ప్రగతి నివేదికలను సమర్పించి సభ ముందు వినిపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చేలుకల తిరుపతి హాజరై మాట్లాడుతూ... అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని,మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రుద్రంగి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగికి అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ చారి,ఎంపీడీవో నటరాజు,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో దళితుల పట్ల అవమానం



రుద్రంగి సెప్టెంబర్ 10 ఎర్రవెల్లి ఫామ్ హౌస్ ముట్టడికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు తిరిగి వెళ్ళిన తర్వాత ఫామ్ హౌస్ ను పసుపు నీటితో శుద్ధి చేశారని,ఇది దళితుల పట్ల చిన్నచూపు చూసే చర్యేనని ఆరోపిస్తూ రుద్రంగి మండల ఎస్సీ సెల్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి ఎస్ఐ మోతీరాం కు వినతిపత్రం అందజేశారు.దళితుల పట్ల ఇంత చిన్నచూపు చూసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఘటనతో దొర అహంకారం బట్టబయలైందని మండిపడ్డారు.దళితులను అవమానించే విధంగా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని ,ఇలాంటి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అక్కినపల్లి శ్రీనివాస్,ఆత్మా కమిటీ మెంబర్ దాసు,సుదర్శన్,సునీల్,గంగ రాజం,అంబటి శ్రీధర్, దయ్యాల రమేష్,ఒడ్యారపు ఆనంద్, రాజయ్య,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి



కరీంనగర్ కల్చరల్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ గుగ్గిల జయశ్రీ-శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, రేకుర్తి-విద్యానగర్ రజక సంఘం అధ్యక్షులు బాలయ్య, గంగిపల్లి శ్రీనివాస్, జలిగం శ్రీనివాస్, నల్లూరి మల్లయ్య, నల్లూరి నందకిషోర్, పొన్నాల రామ్, లక్ష్మణ్, గంగిపల్లి అనిల్, నేరెళ్ల అజయ్ తదితర కుల సంఘాల సభ్యులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ జెండా వీరవనిత చాకలి ఐలమ్మ



నిజాంసాగర్, సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని నిజాంసాగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఆమె త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు ధైర్యానికి, ఆత్మగౌరవానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటానికి ప్రతీకగా నిలిచిందన్నారు.నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చెరగని ముద్ర వేసిందని పేర్కొన్నారు. భయభ్రాంతులకు గురికాకుండా అన్యాయాన్ని ఎదిరించి నిలబడిన ఆమె ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక న్యాయం, సమానత్వం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి చాకలి ఐలమ్మ జీవితం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం రగిలించిన ఉద్యమ స్ఫూర్తి అని నాయకులు పేర్కొన్నారు. ఆమె త్యాగాలు, తెగువ, ధైర్యం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజాపండరి, మహమ్మదనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరవనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు

# ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన పర్యవేక్షణ చేయాలి




కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొని సన్మానాలు స్వీకరించిన డీఎంహెచ్‌వోపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ డిమాండ్ చేశారు. కోతిరాంపూర్ ముకుందలాల్ మిశ్రా భవన్‌లో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రైవేట్ వైద్య సంస్థలను పర్యవేక్షించాల్సిన అధికారులు అదే ఆస్పత్రుల యాజమాన్యాల నుంచి సన్మానాలు స్వీకరించడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అధిక ఫీజులు, అనవసర పరీక్షలు, స్కానింగ్‌లు, మందుల వినియోగం, చికిత్సా విధానాలపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. పేద, మధ్యతరగతి ప్రజలపై అనవసర వైద్య ఖర్చుల భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డీఎంహెచ్‌వో వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నరేష్ పటేల్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులు అరవింద్, అశోక్‌కుమార్, నాయకులు లక్ష్మణ్, సిరిప్రసాద్, విష్ణు, నితిన్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులు వృధా కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 జనం సాక్షి : ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో, అందుబాటులో ఉన్న నీటి వనరులు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష జరిపారు. వివిధ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా చుక్క నీరు సైతం వృధా కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి అవసరాలకు నీటిని నిలువ ఉంచుతూ, పంటలను కాపాడేందుకు వీలుగా రెండు తడుల వరకు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాలు చివరి ఆయకట్టు వరకు చేరేలా గట్టి నిఘా ఉంచాలని, నెల రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నీటి నిల్వలు వృధా కాకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలలో ఎంతమాత్రం రాజీ పడబోమని, నీటి వృధా జరిగి పంటలు ఎండితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. నీటి వృధాను నిలువరించేందుకు అవసరమైన చోట కాలువలు, తూముల మరమ్మతులు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఈ పనులకు కావాల్సిన నిధులను సమకూరుస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఖరీఫ్ పంట సేకరణకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీలుగా గోడౌన్ లలో నిలువ ఉన్న బియ్యం నిల్వలను నిర్దేశిత ప్రాంతాలకు వేగంగా తరలించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకుంటున్న బాలబాలికలకు ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫాంలు కుట్టి అందించేలా స్వయం సహాయక సంఘాలకు బాధ్యతను అప్పగించడం జరిగిందని, వారు సకాలంలో దుస్తులు కుట్టి ఇచ్చేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జెడ్పీ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుతున్న అడిషనల్ డీసీపీ



చొప్పదండి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీసు స్టేషన్ ను గురువారంనాడు కరీంనగర్ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమీషనర్(అడ్మిన్). వెంకట రమణ వార్షిక తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన ఐజూ కు ప్రదీప్ కుమార్, స్టేషన్ ఎస్సై నరేశ్ రెడ్డి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించబడిన విధుల గురించి అడిగి తెలుసుకు న్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్ లో పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా ఉపయోగించే అన్ని రకాల సాఫ్ట్‌వేర్/అప్లికేషన్‌లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి,వాటిని రోజువారీ విధుల్లో విరివిగా విని యోగించాలన్నారు. పోలీస్ స్టేషన్ కి కేటాయిం చబడిన పరికరాలను, అలాగే పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను బ్లూ కోల్ట్ సిబ్బంది వినియోగించే తీరును పరిశీలించారు.ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్ ని పరిశీలించి,పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. నమోదైన సైబర్ నేరాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చొప్పదండి పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజి ంచి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని స్పష్టం చేశారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికల ను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించి న నూతన సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేసుకోవాలని ఆదేశిం చారు.రాబోవు వినాయక చవితి ఉత్సవాల గురించి ప్రసంగిం చారు.విగ్రహాలు ఏర్పాటు చేసే వారు ముందస్తు అనుమతి తీసుకోవాలని, విగ్రహాల వద్ద అనుక్షణం వాలంటీర్లు అందుబాటులో ఉండాలని కోరారు .వినాయకుడి ఆగమనం మరియు నిమజ్జనం సందర్భంగా డీజేలు ఏర్పాటు చేయడం, అధిక శబ్దంతో సంగీతం వినిపించడం మరియు బాణసం చా కాల్చడం అనుమతి లేదు.కావున ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతియుతంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయకుడి ఆగమన కార్యక్రమాలను నిర్వహిం చుకోవాలని కోరడమైనది ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతలను కాపాడే ందుకు సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రవ ంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నవాబుపేట గ్రామపంచాయతీకి వైకుంఠ రథం విరాళం




**చిగురుమామిసెప్టెంబర్10(జనంసాక్షి):**మండలంల ోని నవాబుపేట గ్రామపంచాయతీకి కాంతాల రాధా వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో సమకూర్చిన వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామస్తుల సమక్షంలో అధికారి కంగా అందజేశారు.సుమారు 2లక్షల 25వేల రూపాయల విలువైన ఈ రథాన్ని సొసైటీ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుల్ల రజిత రాజుకు, పాలకవర్గ సభ్యులకు అందజ ేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుల్ల రజిత రాజు మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణించినప్పుడు అంత్యక్రియల నిర్వహ ణకు, భౌతికకాయాన్ని తరలించడానికి తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి క్లిష్ట సమయంలో ఈ వైకుంఠ రథం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.తమ గ్రామంపై ప్రేమాభిమానాలతో ఇంత ఖరీదైన రథాన్ని విరాళంగా ఇచ్చిన కాంతాల రాధా వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు గ్రామపంచాయతీ తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి దాతృత్వం సమాజంలో ఇతరులకు ఎంతో ఆదర్శదాయకమని కొనియాడారు.విరాళం అందించిన సొసైటీ సభ్యులు మాట్లాడుతూ పుట్టిన ఊరికి,గ్రామానికి తమ వంతు సేవ చేయాలనే సత్సంకల్పంతోనే ఈ చిన్న సహాయం అందించామని తెలిపారు .భవిష్యత్తులోనూ నవాబుపేట గ్రామ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అనంతరం గ్రామానికి ఇంతటి మహత్తర సేవ చేసిన దాతల కుటుం బాన్ని,సొసైటీ సభ్యులను సర్పంచ్ గుల్ల రజిత రాజు,గ్రామ పెద్దలు శాలువాలు కప్పి, పూలమాల లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామపం చాయతీ కార్యదర్శి సంపత్,సొసైటీ సభ్యులు కాంతాల రాజేందర్ రెడ్డి,కాంతాల రామకృష్ణారెడ ్డి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కాంతాల రఘువందన్ రెడ్డి,కాంతల గౌతమ్ రెడ్డి,కాంతాల రవీందర్ రెడ్డి, కాంతాల సురేందర్ రెడ్డి,కాంతల ప్రదీప్ రెడ్డి,వార్డు సభ్యులు బోయిని వేణు,పిల్లి గామ పెద్దలు ,యువకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓకే గ్రామంలో నలుగురు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు




**భిక్కనూరు సెప్టెంబర్ 10 (జనం సాక్షి):-** భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి ఒకే గ్రామంలోనే నలుగురు ఉపాధ్యాయులు వివిధ విభాగాలలో మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి మండల ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు రాలుగా ఎంపికయ్యారు.అదే పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అర్చన మండల ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ గా ఎంపికయ్యారు .అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు జ్యోతి మండల ఉత్తమ ఆంగ్లమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు .హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.ఒకే గ్రామంలో వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యారంగానికి వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈపురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయ ురాలకు గ్రామ ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, నట్ట లింగం, బుడ్డ సుగుణ సత్తయ్య,గజివెల్లి మాధవరెడ్డి,కంతి వసంత, నర్సింలు కలిసి ఉత్తమ ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానించారు .ఈక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాకృషికి గ్రామస్తుల సహకారంతో విద్యార్థుల కృషి పట్టుదలతోనే ఉత్తమ పురస్కారాలు అందుకోవడం చాలా సంతోషం వ్యక్తపరిచారు.

## రైతుల సమస్యలపై మేడిపల్లి లో బీజేపీ మహాధర్నా




**మేడిపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రం లో రైతుల కష్టాలపై ప్రభుత్వం స్పందించకపోవడం, ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడటం, కరెంట్ సమస్యలు వెంటాడటం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వంటి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు మేడిపల్లి మండల కేంద్రంలో రైతుల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వ తీరును తీవ్రంగా ప్రశ్నించారు.ఈ మహాధర్నాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతుల పక్షాన తమ గళాన్ని వినిపించారు.

## బాల్కొండలో బిజెపి నేత మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బాల్కొండ న్యూస్ 10 సెప్టెంబర్ (జనం సాక్షి)**బీజేపీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్రనాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల బీజేపీ పార్టీ అధ్వర్యంలో స్థానిక మండల ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు తోట చిన్నయ్య, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆరేపల్లి నర్సయ్య, దీజేవీ మండల ప్రధాన కార్యదర్శి రవి, సీనియర్ నాయకులు లింగ గౌడ్, సేరియాల జగన్, సుంకం శ్రీను, బూత్ అధ్యక్షులు రాంకిషన్, రమేష్, లింగం, సొన్న పవన్ తోట నాగేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ వాసికి పీహెచ్‌డీ




**మేడిపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన డా. సుదబోయిన వెంకటేష్ గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఉస్మానియావిశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (స్వయంప్రతిపత్తి) ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన కాన్వొకేషన్‌లో పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు.గ్రిడ్ కనెక్టెడ్ మల్టీ లెవెల్ ఇన్వర్టర్ ఇన్ ఎలక్ట్రిక్ వెహికల్స్' అనే అంశంపై వెంకటేష్ విశిష్టమైన పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుల మార్గదర్శకత్వంలో ప్రొఫెసర్ ఎం. రవికుమార్ పర్యవేక్షణలో, ప్రొఫెసర్ పి. సతీష్‌కుమార్ సహ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తిచేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అధ్యాపకులు, గ్రామస్థులు పలువురు డా. వెంకటేష్‌ను అభినందించారు. ఆయన సాధించిన విజయం యువతకు, ముఖ్యంగా ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో ముందుకు సాగుతున్న విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# పెద్దకొడప్గల్ లో ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో గురువారం ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆవులను, ఎద్దులను శుభ్రంగా కడిగి రంగురంగుల నూతన వస్త్రాలతో, తీరొక్క గొండలతో అలంకరించారు. సాయంత్రం హనుమాన్ ఆలయంలో పూజలు చేసి ఎద్దులతో ప్రదక్షిణ చేయించారు. తదనంతరం బసవన్నలకు పూజలు చేసి ప్రసాదం తినిపించారు. గ్రామస్తులు హనుమాన్ ఆలయం వద్దకు చేరుకుని రంగురంగుల బసవన్నలను వీక్షించడంతో ఆలయ ప్రాంగణం జన సందోహం నెలకొంది.

# మంగళూరు గ్రామంలో వైద్య శిబిరం



**నిజాంసాగర్ ,సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** మండలంలోని మంగళూరు గ్రామంలో గురువారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, తగిన మందులను అందజేశారు. జ్వరాలు, ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, తాగునీటిని పరిశుభ్రంగా వినియోగించడం వంటి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో గ్రామ ఉప సర్పంచ్ పాల్గొని ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు, వ్యాధులపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో తానాజీ, ఎంఎల్‌హెచ్‌పీ సవిత, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. గ్రామస్థులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



ముస్తాబాద్ సెప్టెంబర్10 (జనం సాక్షి )ముస్తాబాద్ మండల కేంద్రములో రజక సంఘం అధ్యక్షులు సుద్దాల దేవయ్య ఆధ్వర్యములో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములో చాకలి ఐలమ్మ విగ్రహానికి పుల మలాలు వేసి నివాళులు అర్పిం చారు. ఆమె ఆశయాలు నేటి యువత ఆచరించాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమములో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు,గీస భిక్షపతి,గజ్జెల రాజు ,క్రాంతి,ఏళ్ల బాల్ రెడ్డి,ముస్తా బాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,శీలం స్వామి,మెంగని మనోహర్,వివిధ గ్రామాల అధ్యక్షులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాతారంలో ఘనంగా ఎస్ ఏ ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడా పోటీలు




**మల్లాపూర్,సెప్టెంబర్ 10:( జనం సాక్షి)**మల్లాపూర్ మండల స్థాయి ఎస్ ఏ ఎఫ్ ఐ క్రీడా పోటీలు గురువారం సాతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పీహెచ్ఎస్) ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు తదుపరి స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ క్రీడలు ఇంత ఘనంగా జరుగాడ్గానికి కారణమైన కొప్పెర ప్రమోద్-మనీషా,సుద్దాల నరేష్ హరిప్రియ లుసుకు ఈ ఆటల పోటీలకు ఆర్థిక సహకారం అందించి నందుకు వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుక్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకు లు సమర్థవంతంగా చేపట్టారు. పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని నిర్వాహకులు ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ చంద్ర శేఖర్ రెడ్డి యన్ . శ్రీహరి, జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ సాతారం, కే . లక్ష్మణ్, జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ మొగిలిపెట్ , గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, పిఈటి లు ఎస్ జి ఎఫ్ ఐ మండల సెక్రటరీ వినోద్ క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు తదిత ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు మరింతగా నిర్వహిం చాల్సిన అవసరం ఉందని కార్యక్రమం లోవివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కటకం బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు జంగ దేవతి సభ్యులువిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీడీకే 7 ఎల్ఈపీ గనిలో సీపీఆర్ శిక్షణ



**యైటింక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ శ్రీ కె. సాయిబాబు జీడీకే 7 ఎల్ఈపీ గనిని సందర్శించి, త్వరలో నిర్వహించనున్న జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలకు సంబంధించిన సన్నద్ధతను సమీక్షించారు. పోటీ నిర్వహించే ప్రదేశాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుముందు మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన ఆయన.. రక్షణ బృందాల సన్నద్ధత, రక్షణ పరికరాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. రెస్క్యూ సిబ్బందితో మాట్లాడి, పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యవసర వేళల్లో సీపీఆర్ కీలకం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సామర్థ్యాన్ని మరింత పెంపొందించే సంస్థాగత చర్యల్లో భాగంగా జీడీకే 7 ఎల్ఈపీ గనిలో ఉద్యోగులు, సూపర్‌వైజర్లకు కార్డియో పల్మనరీ రెససిటేషన్ (సీపీఆర్) ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ కె. సాయిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె పనిచేయడం అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు (కార్డియాక్ అరెస్ట్) తక్షణమే సీపీఆర్ అందించడం ఎంతో కీలకమని తెలిపారు. వైద్య సహాయం అందేలోపు తొలి కొన్ని నిమిషాల్లో సకాలంలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడిన అనేక వాస్తవ సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి ప్రాథమిక సీపీఆర్ పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అవసరమని అన్నారు. జీడీకే 7 ఎల్ఈపీ గనిని సీపీఆర్ శిక్షణ కార్యక్రమానికి పైలట్ మైన్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం దశలవారీగా ఎస్‌సీసీఎల ్లోని అన్ని గనులు, విభాగాల్లో ఉద్యోగులకు సీపీఆర్ శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ రీజియన్ జీఎం (సేఫ్టీ) శ్రీ మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీ సత్యనారాయణ, జీడీకే 7 ఎల్ఈపీ ఏజెంట్ శ్రీ విజయ్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ శ్రీ రాజేందర్ రెడ్డి, జీడీకే 7 ఎల్ఈపీ గని మేనేజర్ శ్రీ వేణు కుమార్, ఓవర్‌మెన్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత భూముల పై సమగ్ర విచారణ జరపాలని వినతిపత్రం



**మల్యాల సెప్టెంబర్ 10 (జనం సాక్షి)** మల్యాల మండలంలోని 22ఏ జాబితాలో జరిగిన అక్రమ చేర్పులపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేష్ ఆధ్వర్యంలో బిజెపి మండల శాఖ గురువారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యఅతిథి కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు, పేద భూయజమానుల పట్టా భూములను కూడా ఎలాంటి సంబంధం లేకుండా 22ఏ జాబితాలోకి చేర్చడంతో రైతులు తమ భూములను అమ్ముకోలేక,కొనుగోలు చేయలేక,బ్యాంకు రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో భారీ స్థాయిలో అక్రమాలు,తప్పిదాలు జరిగాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా ఒప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని,మల్యాల మండల 22ఏ జాబితాను గ్రామం,సర్వే నంబర్ వారీగా బహిర్గతం చేయాలని, గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని చేర్పులు,తొలగింపులపై పూర్తి ఆడిట్ చేయాలని, ధరణి/భూ భారతి అక్రమాలకు బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, స్వతంత్ర న్యాయ విచారణ లేదా సిబిఐ విచారణ జరిపించాలని,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయడమే తమ డిమాండ్ అని తెలిపారు..కార్యక్రమంలో సర్పంచులు గడ్డం నడిపి మల్లేశం, చీకట్ల లత,సీనియర్ నాయకులు బొట్ల ప్రసాద్, మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్,ఉప సర్పంచులు కొక్కెర మల్లేశం,వినోద్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పొన్నం సాయికుమార్,ఉపాధ్యక్షుడు కొను శ్రీనివాస్,గుగ్గిల గంగరాజు,బీజేవైఎం మండల అధ్యక్షుడు గౌతమ్ కుమార్,కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు సామ మైపాల్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మన,అవుదుర్తి రమా, గుండేటి గంగారం,బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



**మల్లాపూర్, సెప్టెంబర్10( జనం సాక్షి )**మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన శంభు తిరుపతి దంపతుల కుమారుడు త్రినయ్ ఇటీవల జరిగిన ఎంబీబీఎస్ మొదటి రౌండ్ కౌన్సిలింగ్ ఫలితాల్లో స్టేట్ మెరిట్ ర్యాంక్ తో రాజన్న సిరిసిల్ల వైద్య కళాశాల లో సీటు సాధించిన సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు సంగ గంగరాజం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యుడిగా ఎదగాలనే లక్ష్యంతో చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించడం ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శం భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరకంటి గంగ మల్లయ్య,వేల్పుల రాజం, జాల మల్లేష్, ఎగుర్ల కొమురయ్య,తొట్ల మల్లయ్య, బింగి మల్లేష్, మధు, సంపత్,రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## దళితులను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 10(జనంసాక్షి )**దళితులపై చిన్నచూపు చూపుతూ, వారు నడిచిన నేలపై పసుపు నీళ్లు చల్లి, ఆ వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ అవమానకరంగా వ్యవహరించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు.సామాజిక సమానత్వానికి భంగం కలిగించే ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బిగుళ్ల విజయ్, ఫ్యాక్స్ డైరెక్టర్ ఎలుక అనిల్, కాంగ్రెస్ నాయకులు ఎలుక స్వామి, అంజి, అరుణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**సదాశివనగర్, సెప్టెంబర్10 (జనంసాక్షి):**సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఆమె ఆశయాలను నేటి తరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# ప్రైవేటు పాఠశాలలు కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో ఆచార్య దేవోభవ



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాల ల యాజమాన్యాల సంఘం వారి ఆధ్వర్యంలో ఆచార్యదేవోభవ 2026 కార్యక్రమాన్ని స్థానిక ఇందూరు హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, విశిష్ట అతిథులుగా బోధన్ మండల విద్యాశాఖ అధికారి ఏ నాగయ్య, సాలూర మండల విద్యాశాఖ అధికారిణి రాజీ మంజూష హాజరయ్యారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ లోని ట్రస్మా ఆధ్వర్యంలో ఉన్నటువంటి ప్రతి పాఠశాలలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని అతిథుల చేతులమీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు 25 పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయు లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిశోర్, గౌరవ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాస్ రావు, బోధన్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల హరికృష్ణ, కార్యదర్శి మంతె సురేష్, కోశాధికారి కృష్ణమోహన్, ట్రస్మా డివిజన్ అధ్యక్షులు మిద్దెల రాజు,ట్రస్మా డివిజన్ సెక్రెటరీ అనిల్ కుమార్,ట్రస్మా డివిజన్ కోశాధికారి సురేష్ ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , వివిధ పాఠశాలల మరియు కళాశాలల కరెస్పాండంట్ లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళితులను అవమానిస్తే సహించం



**శంకరపట్నం,సెప్టెంబర్10జనంసాక్షి**శంకరపట్నం: దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకం విద్యాసాగర్ డిమాండ్ చేశారు.గురువారం శంకరపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో దళితులు నిరసన తెలిపిన అనంతరం పసుపు నీళ్లు, పాలతో ప్రాంతాన్ని శుద్ధి చేయడం దళిత సమాజాన్ని అవమానించే చర్యగా అభివర్ణించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పార్టీలు వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించడం సరికాదన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. .కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బొజ్జ చంద్రమౌళి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఓదెల రాజయ్య, రాజాపూర్ సర్పంచ్ కొంకటి రవి, మేకల శుభాష్, అంజి, కనుకుట్ల సాగర్, కనకం మహేష్, కొయ్యడ వినోద్ కుమార్, సుంకె ప్రవీణ్ కుమార్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం



రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితే,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 24/7 అంబులెన్స్ లు,మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో పెట్టాలని, సిరిసిల్ల జీజీహెచ్, వేములవాడ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది,ఎమర్జెన్సీ కేర్ అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీసులు, అగ్ని మాపక శాఖలు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా రవాణా శాఖ అధికారులు నిమజ్జనం సాఫీగా సాగేలా కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు..నీటి వనరుల వద్ద బారికేడింగ్,లైటింగ్, కావలసిన క్రేన్లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నీరు, ఇసుక నిలువ ఉండాలి జిల్లాలోని అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ వివరాలను పోలీస్ శాఖ వెబ్ సైట్ లో నమోదు చేయాలని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. నిమజ్జనం రోజున నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కోరారు.ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీరు,ఇసుక నిలువ ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ వారి వెబ్సైట్ లో వివరాలు నమోదు చేయాలని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.వారికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఎన్ పీ డీ సీ ఎల్, జిల్లా పంచాయతీ శాఖ, మత్స్య శాఖ అధికారులు, తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ



**భిక్కనూరు సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**–భిక్కనూరు మండల కేంద్రంలోని గిద్ద హరిజనవాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం 14వవార్డు సభ్యుడు, కౌసల్య దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబచ్చుగారి జ్ఞానప్రకాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కూల్ యూనిఫామ్స్ విద్యార్థులకు అందజేశారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంతో అన్నిరకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు, మెరుగైన విద్యకోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈసందర్భంగా సూచించారు,ఈక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మాలతి,ఎర్రవట్టి రమేష్, జంగం బాలరాజు, పైతరి అరుణ,కుశల కంటి మమత, పొట్టి గిని అనిత తదితరులు పాల్గొన్నారు.

## యం బి బి ఎస్ ఉచిత సీటు సాధించిన ముదాం అక్షయకు సన్మానం



**భిక్కనూరు సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**–భిక్కనూరు పట్టణ కేంద్రంకు చెందిన ముదాం సురేందర్– శిరీషా దంపతుల కుమార్తె అక్షయ సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో యం.బి.బి.ఎస్ లో ఉచిత సీటు సాధించడం పట్ల మున్నూరు కాపు సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పాల్గొని అక్షయను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం సర్పంచ్ రేఖ మాట్లాడుతూ విద్యాపట్ల మరింత శ్రద్ధచూపుతు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు,అక్షయ సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బల్యాల వెంకటనర్సింలు,ముదాం సత్తయ్య,ముదాం సురేష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## బి ఆర్ ఎస్ వి నాయకుల ముందస్తు అరెస్టు



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** గురు వారం తెల్లవారుజామున 4 గంటలకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే సమాచారంతో పోలీసులు ముందస్తుగా బి ఆర్ ఎస్ వి నాయకుల్ని అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్, సబ్బని హరీష్ లు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్ని అరెస్టులు చేసినా భయపడే ప్రసక్తే లేదని, అరెస్టులు, నిర్బంధాలతో విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయలేరని స్పష్టం చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో షేక్ సికిందర్, చోటు, మట్ట శ్రీనివాస్, ఎస్,కె,అప్రోచ్, శ్రీనివాస్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి** పచ్చని ప్రకృతిని పలకరిస్తూ.. బంజారా సంస్కృతిని చాటుతూ.. మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలు కరీంనగర్‌లోని 11వ డివిజన్ రామచంద్రాపూర్ కాలనీలో గురువారం సంప్రదాయబద్ధంగా జరిగాయి. పాటలు, నృత్యాలు, సంప్రదాయ ఆచారాలతో బంజారా సంస్కృతి వైభవాన్ని చాటిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, బంజారా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఎన్నికల అనంతరం అందరం కలిసిమెలిసి పనిచేస్తూ, ఆయాప్రాంతాల అభివృద్ధికి పాటు పడదామని పేర్కొన్నారు. బంజారా సమాజంలో ఒకడిగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని,బంజారా సమాజంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఆకుల నరసన్న తెలిపారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారమేనని, వ్యవసాయం పై ఆధారపడిన కుటుంబాల కష్టాలు, సమస్యలు తమకు తెలుసన్నారు. బంజారాల సంప్రదాయాలు, సంస్కృతిని గౌరవిస్తామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన శీతల భవానీ వేడుకల్లోనూ తాను పాల్గొన్నానని గుర్తుచేశారు. బంజారా సమాజంతో తన అనుబంధం కొనసాగుతుందని, వారి కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద, 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీతో పాటు బంజారా నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనపర్తి లో సమీకృత చేపల పెంపకం యూనిట్ ను సందర్శించిన



**వీణవంక సెప్టెంబర్ 10(జనం సాక్షి)** వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో సమీకృత చేపల పెంపకం యూనిట్ ను సందర్శించిన జిల్లా గ్రామీణాభివృది అధికారి గీత,కనపర్తి గ్రామంలోని గుళ్ళ అనిల్ కుమార్, బంగారి కిరణ్ కుమార్,సంయుక్తంగా 20 గుంటల భూమిలో నిర్వహిస్తున్న 15000 లీటర్ల రెండు ట్యాంక్ లు ఒక్కొక్కటి1500 చేపపిల్లల కెపాసిటీ కల ఈ ట్యాంక్ లలో 2600 బొమ్మ,కోరమేను చాపలను పెంచుతున్నామనినిర్వాహకులుతెలిపారు. డిఆర్ డి ఓ గీత మాట్లాడుతూ కోళ్లు పెంపకం కొరకు వి,బి, జి రామ్జీ పథకంలో షేడ్ లు,పారం పాండ్ లు ఇస్తున్నామని,మహిళా సంఘాల ద్వారా స్త్రీనిది ద్వారా సిఐఎఫ్ ద్వారా రుణాలు ఇప్పిస్తున్నామని తెలిపారు.మత్స్య శాఖ ద్వారా సబ్సిడీ కూడా పొందే అవకాశాలు ఉన్నాయని, రైతులు సాధారణ వ్యవసాయం కాకుండా ఇలాంటి చేపలు ,కొల్లు, రొయ్యలు,కూరకాయలు,సాగు చేయాలని తక్కువ భూమిలో ఎక్కువ లాభం పొందే ఇలాంటి సాగు చేయడానికి రైతుకు ముందుకు రావాలని డి,ఆర్,డి,ఓ తెలిపారు. అనంతరం వివో ఏ సమీక్ష సమావేశంలో పాల్గొని పనితీరును సమీక్షించారు.వీణవంక యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ తో కలిసి పి,ఎమ్,ఎఫ్ ఎమ్,ఈ,ద్వారా నాగలక్ష్మి పున్నం కు ఐదు లక్షల బేకరీ యూనిట్, ను కాసనగోట్టు ఉమా కరుణాకర్ కు రెండు లక్షల పిండి గిర్ని యూనిట్ ను సాంక్షన్ లెటర్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం అడిషనల్ డి,ఆర్,డి ఓ,రవికుమార్,డిపిఎం లు సతీష్,కరుణాకర్ ఏపీఎం లు సుధాకర్,రఘుపతి,సిసి లు ఘణశ్యామ్,ఆనంద్,తిరుపతి, రాజ్ కుమార్,టిఏ రజిత,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**జనంసాక్షినిజాంసాగర్ ,ెప్టెంబర్ 10**:నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌ను కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ వై. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులు, సీసీటీఎన్ఎస్ పనితీరు తదితర అంశాలను సమీక్షించారు పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పోలీసుల నిరంతర గస్తీతో ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడంతో పాటు నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు.రోల్ కాల్ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధుల నిర్వహణలో అప్రమత్తత, క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరిని పాటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు.సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గణేష్ నవరాత్రులకు ముందస్తు భద్రతా చర్యలు రానున్న గణేష్ నవరాత్రులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు, గస్తీ చర్యలు చేపట్టాలని తెలిపారు.పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి స్టేషన్‌లోని పెండింగ్, లాంగ్ పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించిన ఎస్పీ వాటిని నిర్దేశిత సమయంలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా ప్రతి కేసును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్టేషన్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు సీసీటీఎన్ఎస్‌లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు.ప్రజల శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ వై. రాజేష్ చంద్ర సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో బాన్సువాడ డీఎస్పీ పి. విట్టల్ రెడ్డి, బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య, నిజాంసాగర్ ఎస్ ఐ శివకుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ సర్పంచుల ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు



**గంగాధర సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు గురువారం ఉదయం ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ వెళుతున్న తాజా మాజీ సర్పంచులను పోలీసులు అడ్డుకుని తాజా మాజీ సర్పంచుల జేఏసి జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం (సాగర్).మండల అధ్యక్షుడు మడ్లపెల్లి గంగాధర్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పులు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాక తెచ్చిన అప్పులు తీర్చలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చంద్రన్ పల్లీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ మంత్రి



**ఇందల్వాయి సెప్టెంబర్ 10 జనం సాక్షి**ఇందల్వాయి మండలంలోని చంద్రన్ పల్లీ సర్పంచ్ ఆరేటి రఘు కుటుంబాన్ని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు గురువారం పరామర్శించారు, ఇటీవలే ఆరేటి రఘు వాళ్ళ అమ్మ మాజీ సర్పంచ్ ఆరేటి బాలవ్వ అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు, తల్లీ మృతి పై ఆందోళన చెందవద్దని సర్పంచ్ ఆరేటి రఘు కు భరోసా కల్పించారు, చంద్రన్ పల్లీ గ్రామ అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్ ఆరేటి బాలవ్వ ఎంతో తపించిపోయేవారని గుర్తు చేశారు,ఆయన వెంట మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సంజీవ రెడ్డి, తదితరులు ఉన్నారు

## గుండారంలో విద్యార్థులకు యూనిఫాం షూల పంపిణీ



**కమాపూర్,సెప్టెంబర్ 10, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం కేంద్రంలోని గుండారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, షూలను గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో, శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొడుకుతో సహా తల్లి బావిలో దూకి ఆత్మహత్య

**మల్యాల సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం రోజు తల్లి తన కొడుకుతో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి తల్లి కవిత మృతదేహం లభ్యం,బాలుడు మృతదేహం గాలింపు వివరాల్లోకెళ్తే మల్యాల మండలం కేంద్రంలోని విద్యానగర్(పంపు)కు చెందిన గుండేటి కవిత(34) గురువారం తెల్లవారుజామున తన సోదరుడు ఆడెపు కొమురయ్య కు ఫోన్ చేసి తాను చనిపోతున్నానని,తన ఇద్దరు కొడుకులని మంచిగా చూసుకోవాలని చెప్పి అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది.కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించి ఆమె కోసం గాలించగా, సుమారు 5:30 గంటలకు ముత్యంపేట శివారులోని మారుపాక విశ్వనాథ్ బావి వద్ద ఆమెకు సంబంధించిన చెప్పులు,మొబైల్ ఫోన్ గుర్తించి బావిలో పరిశీలించగా కవిత నీటిలో



తేలుతూ కనిపించడంతో ఫైర్ సిబ్బంది సహాయంతో ఆమె మృతదేహాన్ని బయటకు తీసి తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి ,జగిత్యాలకు తరలించారు.చిన్న బాలుడు శశాంక్ మృతదేహం కోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి .మృతురాలు కవితకు ఇద్దరు కుమారులు,పెద్ద కొడుకు నిఖిలేశ్ (11),చిన్న కుమారుడు శశాంక్(7) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అప్పులు మరియు చిన్న కుమారుడి అనారోగ్యం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన కవిత,తన చిన్న కుమారుడిని బావిలో పడవేసి,అనంతరం తాను కూడా బావిలో దూకి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.ఘటనపై మృతురాలి అన్న ఆడెపు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.



# వీర్లపల్లి గ్రామంలో సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

**యైటింక్లైన్కాలనీ,సెప్టెంబర్10(జనంసాక్షి):**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశాల మేరకు 21వ డివిజన్లో గడపగడపకూ సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డివిజన్ ఇన్చార్జి గుండేటి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర్లపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గత 1000 రోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, రామగుండం నియోజకవర్గంతో పాటు 21వ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుండేటి రాజేష్ మాట్లాడుతూ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జి కొక్కిరాల శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, రాజుతో పాటు పార్టీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత భూముల జాబితాలో భారీ అవకతవకలు

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 10(జనంసాక్షి )**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో భారీ స్థాయిలో అక్రమాలు, తప్పిదాలు జరిగాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా ఒప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఇల్లంతకుంట బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ అన్నారు .ఇల్లంతకుంట మండలంలోని 22ఏ జాబితాలో జరిగిన అక్రమ చేర్పులపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ గురువారం ఇల్లంతకుంట తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్కు బీజేపీ మండల శాఖ తరఫున వినతిపత్రం అందజేశారు.అనంతరం అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు, పేద భూ యజమానుల పట్టా భూములను కూడా ఎలాంటి సంబంధం లేకుండా 22ఏ జాబితాలో చేర్చడంతో వారు భూములను అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక, బ్యాంకు రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇల్లంతకుంట మండలంలో కోర్టు వివాదాలు లేని ప్రైవేటు పట్టా భూములు సైతం 22ఏ జాబితాలోకి ఎలా వచ్చాయో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇల్లంతకుంట మండల 22ఏ జాబితాను గ్రామం, సర్వే నంబర్ వారీగా బహిర్గతం చేయాలని, గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు జరిగిన చేర్పులు,



తొలగింపులపై పూర్తి ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ధరణి, భూ భారతి పోర్టల్ డిజిటల్ లాగ్స్పై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి, అక్రమాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర న్యాయ విచారణ లేదా సీబీఐ విచారణ జరిపించాలని, నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉండి పోరాడుతుందని భూమల్ల అనిల్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రల సంతోష్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తక్క, ముస్కాన్పేట ఉపసర్పంచ్ దాసరి లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్, కరికె నవీన్ కుమార్, మండల కార్యదర్శి ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కోశాధికారి పిల్లి గోపాల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య రాజు, యువ మోర్చా అధ్యక్షుడు మంత్రి అరుణ్, కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, సీనియర్ నాయకులు తిప్పారపు అశ్రుత, అలువాల భారతి తదితరులు పాల్గొన్నారు.

# కంఫర్ట్ స్కూల్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానం

**కమాన్ పూర్, సెప్టెంబర్ 10, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్, కూనారం రోడ్‌లో ట్రస్మా - తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్, పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ట్రస్మా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు ఏ. కేశవ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, కోటా ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ అంజి రెడ్డి, ఎంఈఓ సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చి రెడ్డి, కోశాధికారి ఓదెలు యాదవ్ హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కంఫర్ట్ గ్రామర్ స్కూల్‌కు అరుదైన గౌరవం దక్కింది. పాఠశాలను అత్యుత్తమ ప్రమాణాలతో నడుపుతూ, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తున్నందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ సౌమ్య వినయ్ కి "ఉత్తమ కరస్పాండెంట్, ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డు వరించింది. అలాగే అదే పాఠశాలలో ఎంతో అంకితభావం తో విద్యార్థులకు సులభ రీతిలో పాఠాలు బోధిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఆదర్శ ఉపాధ్యాయురాలు సంధ్య టీచర్ గారికి "ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డు లభించింది. అవార్డు రావడం పట్ల ఈ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపక బృందం ,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.






**ఘనంగా తెలంగాణ జానపద కళాకారుల బోనాల జాతర**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10, (జనంసాక్షి)** కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ నుంచి కోతిరాంపూర్ పోచమ్మ ఆలయం వరకు తెలంగాణ జానపద కళాకారుల బోనాల జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. జానపద కళాకారుల గౌరవ అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణ మాసంలో జానపద కళాకారుల ఆధ్వర్యంలో బోనాల జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, 250 గజాల స్థలం, పెన్షన్ సౌకర్యంతో పాటు అర్హులైన వారికి ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను శాలువాలు, ప్రశంసాపత్రాలతో సన్మానించారు.
కళాకారులు ప్రదర్శించిన కోలాటాలు, నృత్యాలు, డప్పు వాయిద్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం కోతిరాంపూర్ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో కలర్ సత్తన్న, ఆనంద్, ఎద్దు మమత, విజయ తదితరులు పాల్గొన్నారు.



# కాటన్ చీరల కూలి పెంచాలి

## సిఐటియు నాయకులు మూషం రమేష్

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** సిరిసిల్లలో గత పది రోజులుగా కాటన్ చీరల కూలి పెంపుకై చేపట్టిన సమ్మె ఉధృతమైంది. దీంతో గురువారం స్థానిక జౌళి శాఖ ముందు కార్మికులు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడైన మూషం రమేష్ మాట్లాడుతూ కాటన్ చీరల యజమానులు మొండి వైఖరి ఆలంబిస్తున్నారని అన్నారు. జౌళి శాఖ అధికారులు జోక్యం చేసుకొని కూలి పెంపుకై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కాటన్ కార్మికుల పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేయాలి

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** అసెంబ్లీలో బీ,ఆర్,ఎస్ ఎమ్మెల్యేలపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తి వేయాలని బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తెలంగాణ భవన్ లో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్,బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దూషణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యేల సస్పెన్షన్‌పై న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని బీఆర్,ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్ అన్నారు. గురువారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి వారం రోజుల పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచామని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలన వద్దనే నిర్ణయానికి ప్రజలు వచ్చారని పేర్కొన్నారు. అసెంబ్లీలో బీ,ఆర్,ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, దిడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

నిర్వహించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఒక్క కందకుర్తి పుష్కర క్షేత్రం వద్దనే అన్ని శాఖల పనులను కలుపుకుని సుమారు 30 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామని వివరించారు. భక్తుల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, సురక్షితమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాగా, పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు శ్రవణ్, వెంకట రమణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

**వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై**

**మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నాయకుల వినతి యూ**



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అన్ని వసతులు కల్పించాలని కోరుతూ బోధన్ మన్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు బోధన్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పసులోటి గోపి కిషన్ మాట్లాడుతూ, పట్టణ పరిధిలోని 38 వార్డులలో శానిటేషన్, దెబ్బతిన్న రోడ్ ల మరమ్మత్తు, గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగినపుడు మంచినీటి వ్యవస్థ, ఇస్తారాకులు తొలగించడం మరియు బోధన్, శక్కర్ నగర్, జూనియర్ కాలేజ్ బావి, పసుపు వాగు వద్ద నిమజ్జన సమయంలో ఇబ్బందుల ఎదురుకాకుండా క్రేన్ ల ఏర్పాటు, బైపాస్ ప్రాంతంలో లైట్ల ఏర్పాటు రథలు వెళ్లే దారిలో ప్రమాదకరమైన వైర్లని తొలగించి గణేష్ మండపాల దగ్గర శుభ్రతగా ఊడ్చి ముగ్గులు వేయడం జూనియర్ కళాశాల వద్ద ఉన్న బావి చుట్టూ ఫెన్సింగ్ మరియు ఇనుప జాలి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, మాజీ కౌన్సిలర్లు గొడుగు ధర్మపురి, మాసిని వినోద్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, నాయకులు హన్మండ్లు చారి, పెరక వెంకటేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, నాయకులు కలిగోట కృష్ణ, గడ్డం శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, బొడ్డు సురేష్, హరి, రవికుమార్ , అనీల్, పడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువల పరిరక్షణే లక్ష్యంగా సీరత్ ప్రచారం

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** నైతిక విలువల పరిరక్షణ, శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జమాఅత్-ఎ-ఇస్లామి హింద్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు "2026 సీరత్ ప్రచారం" నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆదర్శ జీవితాన్ని సమాజానికి పరిచయం చేయడంతో పాటు నేరాలు, మాదకద్రవ్యాల వ్యసనం, సైబర్ మోసాలు, మహిళలపై అఘాయిత్యాల వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా కరీంనగర్ వ్యాప్తంగా సుమారు 4 లక్షల మందికి సందేశాన్ని చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 30కి పైగా వృత్తి నిపుణుల సమావేశాలు, 35కు పైగా సామాజిక కార్యక్రమాలు, మతాంతర సమావేశాలు, డిజిటల్ ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రచారంలో భాగంగా సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు "సీరత్ ఎక్స్‌పో-2026" నిర్వహించనున్నారు. మొదటి రోజు యువత సమావేశం, రెండో రోజు వృత్తి నిపుణుల సమావేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, మూడో రోజు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నైతికత, సమానత్వం, సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రచార లక్ష్యమని పేర్కొన్నారు.




# రాతి తో కూడిన ద్వారం దేవాలయానికి వితరణ

సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) : తన కుమారుడు విరహాన్ష్ బిట్టు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం, మండలంలోని కనుకుల గ్రామానికి చెందిన కైర రమేష్, గురువారం దాదాపు 16,వేల రూపాయల నగదుతో చేయించిన, రాతితో కూడిన ద్వారాన్ని, కనుకుల గ్రామ శివాలయ సుబ్రహ్మణ్య స్వామి కి రమేష్ తల్లిదండ్రులు కైర వజ్రమ్మ వీరయ్య జ్ఞాపకార్థం అందజేశారు.



### ఆల్ప్రాజోలం అక్రమ రవాణాదారులపై

# నిజామాబాద్ పోలీసుల ఉక్కుపాదం




◆డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా సంపాదించిన రూ : 3.02 కోట్లాది రూపాయల విలువైన ఆస్తులపై జప్తు చర్యలు

◆అంతర్రాష్ట్ర డ్రగ్ అక్రమ సరఫరా నెట్‌వర్క్‌పై పకడ్బందీ దర్యాప్తు: పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 జనం సాక్షి నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ తయారీ , రవాణా , సరఫరా మరియు విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు, నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్ పర్యవేక్షణలో , నిజామాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ మరియు నిజామాబాదు ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో అంతర్రాష్ట్ర ఆల్ప్రాజోలం అక్రమ సరఫరా నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు.

**అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్ల అరెస్ట్**

నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం అక్రమ సరఫరాకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లపై అతీ.ఔనీ.127/2025గా ఔఊఖూ ఐఞఙిలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి , వారిలో నలుగురిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.వారి వద్ద నుండి సుమారు 1.087 కిలో గ్రామ్స్ ఆల్ఫోజోలం , దాని విలువ సుమారు రూ.4.50 లక్షలు, ఊఎబీనిటజీతి తి20 కారు ( ూ 18 ఊ 4755 ) , ఓజీలీబీతి ాలితిటబి ఆలితితీవ కారు ( ూ 08 ఇఊ 2753 ) , 5 మొబైల్ ఫోన్లు మరియు రూ.3.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

**రాజస్థాన్ నుంచి ఆల్ప్రాజోలం అక్రమ రవాణా**

కేసు దర్యాప్తులో భాగంగా నిందితులను విచారించగా ఆల్ప్రాజోలం అక్రమ సరఫరాకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. వారి విచారణ మరియు ఇతర ఆధారాల ఆధారంగా ఆల్ప్రాజోలం మాదకద్రవ్యాన్ని రాజస్థాన్ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అక్కడి నుండి చిన్న మొత్తాలలో వివిధ మార్గాల ద్వారా ఆల్ప్రాజోలంను నిజామాబాద్ మరియు నిర్మల్ ప్రాంతాలకు అక్రమంగా తరలించి , స్థానికంగా మాదకద్రవ్యానికి డిమాండ్ ఉన్న వ్యక్తులకు సుమారు కిలోకు రూ.4 లక్షల నుండి రూ.5 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఈ అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా నిందితులు భారీ మొత్తంలో అక్రమంగా నగదు సంపాదించినట్లు గుర్తించారు. ఆ నగదుతో కార్లు, వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు, నివాస గృహాలు కొనుగోలు చేయడంతో పాటు, బ్యాంకు ఖాతాల్లో నగదు నిల్వలు మరియు డిపాజిట్లు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**అక్రమంగా సంపాదించిన ఆస్తుల గుర్తింపు, జప్తు**

డ్రగ్స్ డబ్బుతో కూడగట్టిన రూ 3.02 కోట్ల ఆస్తులపై జప్తు చర్యలు మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు , వారు డ్రగ్స్ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి , చట్టప్రకారం జప్తు /అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ క్రమంలో నిజామాబాద్ , నిర్మల్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లోని సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు , తహశీల్దార్ కార్యాలయాలను సంప్రదించి నిందితులు మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థిర , చర ఆస్తుల వివరాలను సేకరించారు.దర్యాప్తులో ం1 గంధం శ్రీనివాస్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు , ం2 బొట్ల కాటమయ్య గౌడ్ ఆల్ప్రాజోలం అక్రమ విక్రయాల ద్వారా సంపాదించినట్లు అనుమానిస్తున్న ఆస్తులను గుర్తించారు. ప్రభుత్వ విలువల ప్రకారము సుమారు రూ 3.02 కోట్ల ఆస్తులను గుర్తించగా , బహిరంగ మార్కెట్లో వాటి విలువ ఎన్నోరెట్లు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.గుర్తించిన ఆస్తులపై సంబంధిత కాంపిటెంట్ అథారిటీ , చెన్నై వారి ద్వారా ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ సెక్షన్ 68ఎఫ్ (2) కింద జప్తు/అటాచ్‌మెంట్ చర్యలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

**జప్తు/అటాచ్‌మెంట్ చేసిన ఆస్తుల వివరాలు**

4.20 ఎకరాల వ్యవసాయ భూమి,667 చదరపు గజాల ఖాళీ స్థలాలు,2 నాలుగు చక్రాల వాహనాలు 1 ద్విచక్ర వాహనం,బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.5 లక్షల నగదునిందితులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి , సంబంధిత అధికారుల ద్వారా జప్తు / అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టేందుకు సుమారు ఒక సంవత్సరం పాటు నిరంతర దర్యాప్తు మరియు న్యాయపరమైన ప్రక్రియ కొనసాగింది.

**సాంకేతిక పరిజ్ఞానంతో కీలక ఆధారాల సేకరణ శ్రీ**

ఈ కేసు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు సమర్థవంతంగా వినియోగించారు. నేరంతో సంబంధం ఉన్న సుమారు 10 మంది వ్యక్తుల మొబైల్ ఫోన్ సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి , దర్యాప్తుకు అవసరమైన కీలక సమాచారాన్ని సేకరించారు.

ఆల్ప్రాజోలం అక్రమ రవాణాను గుర్తించడం నుంచి డ్రగ్ నెట్‌వర్క్‌ను ఛేదించడం , అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించడం , వాటిపై చట్టపరమైన జప్తు / అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టే వరకు సుమారు 10 మంది పోలీసు సిబ్బంది చేసిన నిరంతర కృషి ఫలితంగానే ఈ చర్యలు సాధ్యమయ్యాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

**డ్రగ్ నెట్‌వర్క్‌పై ఆర్థిక దర్యాప్తు కూడా కొనసాగుతుంది**

డ్రగ్స్ అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులను అరెస్ట్ చేయడం మాత్రమే కాకుండా , మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన అక్రమ ఆస్తులను గుర్తించి జప్తు చేయడం ద్వారా డ్రగ్ మాఫియాపై ఆర్థికంగా కూడా గట్టి దెబ్బ కొట్టే విధంగా చర్యలు కొనసాగిస్తామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల తయారీ , కొనుగోలు , రవాణా , నిల్వ , పంపిణీ , విక్రయాలు , ఆర్థిక లావాదేవీలు మరియు వినియోగం వరకు మొత్తం డ్రగ్ వ్యవస్థపై నిరంతర నిఘా కొనసాగుతుందని , అంతర్ జిల్లా పోలీసుల సమన్వయంతో దర్యాప్తును మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ సంబంధిత పోలీసు సిబ్బందిని మరియు నిజామాబాదు ఈగల్ టీమ్ ను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

**యువత , విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: పోలీస్ కమిషనర్**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రజలకు , ముఖ్యంగా యువత మరియు విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , విద్యాసంస్థల నిర్వాహకులు , ప్రజాప్రతినిధులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ అక్రమ రవాణా , అక్రమ నిల్వ , విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు.డ్రగ్ నెట్‌వర్క్‌లను పూర్తిగా నిర్మూలించడంలో , ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో , ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పోలీస్ కమిషనర్ తెలిపారు.మత్తు పదార్థాలు లేని తెలంగాణ నిర్మాణానికి చేయి చేయి కలుపుదాం అన్నారు.

## విద్యుత్ కోతలపై బీజేపీ ధర్నా

### హుజురాబాద్-హుస్నాబాద్ ప్రధాన రహదారిపై సీఎం దిష్టిబొమ్మ దహనం..

### నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



సైదాపూర్ సెప్టెంబర్ 10(జనంసాక్షి) : మండలంలో తరచూ విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ బీజేపీ మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నాకు దిగారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ హుజురాబాద్- హుస్నాబాద్ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చిన నాయకులు, కార్యకర్తలు విద్యుత్ కోతలను నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సంం౯ర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు దంచనల శ్రీనివాస్ మాట్లాడుతూ. మండలంలోని పలు గ్రామాల్లో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని ఆరోపించారు. పగలు, రాత్రి తేడా లేకుండా కోతలు విధిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గృహ వినియోగదారులు సైతం విద్యుత్ కోతలతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

**ప్రధాన రహదారిపై బైఠాయింపు**

విద్యుత్ కోతలకు నిరసనగా బీజేపీ నాయకులు హుజురాబాద్-హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**సీఎం దిష్టిబొమ్మ దహనం**

ఆందోళనలో భాగంగా బీజేపీ నాయకులు సీఎం దిష్టిబొమ్మను తీసుకొచ్చి రోడ్డుపై దహనం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. విద్యుత్ కోతలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. రహదారిపై ఆందోళన చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, ఆందోళన విరమించాలని బీజేపీ నాయకులకు సూచించారు. అయితే నాయకులు తమ నిరసనను కొనసాగించడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి**

మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారులు తక్షణమే గుర్తించి పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా తరచూ విద్యుత్ కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మారెడ్డి,భరద్వాజ,రఘు,నెల్లి శ్రీనివాస్,శ్రీనాథ్, ఆనంద్, సాయి ఇతరులు పాల్గొన్నారు.

## సిరికొండలో దళిత జేఏసీ నాయకులనిరసన ర్యాలీ

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై వ్యాఖ్యలను ఖండించిన నాయకులు



సిరికొండ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనమండలి సభ్యుడు తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం సిరికొండ మండల కేంద్రంలో దళిత జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ చౌరస్తా వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత జేఏసీ నాయకులు నక్క రాజేందర్, రావుట్ల రమేష్, నక్క రాజేశ్వర్‌మొట్టల రాము,చిట్యాల రవి శంకర్ లు మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌పై చిత్తశుద్ధి లేని వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగినదన్నారు. వ్యాఖ్యలు చేసిన బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దప్పులతో కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి పిలుపులో భాగంగా అక్కడికి వెళ్లిన దళిత సోదరులు తిరిగి వెళ్లిన అనంతరం... "దళితులు రావడం వల్ల ఈ ప్రాంతం మైలపడిందంటూ" పసుపు నీళ్లు చల్లి దళిత సమాజాన్ని అవమానించారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు లేకుండా మీరు బ్రతకలేరనే విషయాన్నీ మరచి పోయారా అంటూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించి, పసుపు నీళ్లు చల్లిన బాధ్యులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు పట్టుబట్టారు. సమాజంలో ఇంకా ఇలాంటి వివక్షాపూరిత చర్యలకు పాల్పడటం సరికాదని, బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన లను తీవ్రతరం చేస్తామని దళిత జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్ల బచ్చన్న,మొట్టల దీపక్, పిప్పర సంజీవ్, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో ముందుకు సాగాలి

## తెలంగాణ ఆదర్శ పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి



**సదాశివనగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి సూచించారు. గురువారం సదాశివనగర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. "అమ్మ చాక్లెట్ డబ్బాను సజ్జపై పెడితే దాన్ని అందుకోవడానికి ఎలాగైతే ప్రయత్నిస్తామో.. అదే విధంగా జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో ప్రయత్నించాలి" అని విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులకు పాఠశాలలో లేదా వ్యక్తిగతంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. బాల్య వివాహాల కారణంగా గర్భధారణ, ప్రసవ సమయంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, శిశువుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అవగాహన కల్పించారు.

పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఏ. సాత్విక (బైపీసీ ద్వితీయ సంవత్సరం) విద్యార్థినిని కమిషన్ చైర్మన్ అభినందించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు అవసరమైన వనరులు, సౌకర్యాల గురించి ప్రధానోపాధ్యాయులు కే. రాజారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో, జిల్లా విద్యాధికారి మల్లికార్జున్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం, ప్రధానోపాధ్యాయులు కే. రాజారెడ్డి, సదాశివనగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, హాస్టల్ వార్డెన్ ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తొలి భూపోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మ:బి. మల్లేష్

**బోధన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, నాటి నైజాం పాలనలో భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లెపూల శంకర్ మరియు ఆ సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, కౌన్సిలర్ దాము, నక్క లింగారెడ్డి,కౌన్సిలర్ సంగ్రామ్, కౌన్సిలర్ రవి, ఏం బెల్లీ గంగారాం, దీపక్, నవీన్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పడాల శంకర్, టియుసిఐ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు యాదగిరి గౌడ్ మోహన్ డి. నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివరహా స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ జన్మదిన వేడుకలు



**కమాన్ పూర్, సెప్టెంబర్ 10, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరహా స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ జన్మదిన వేడుకలను ఆలయ కమిటీ డైరెక్టర్ ల ఆధ్వర్యంలో గురువారం దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దామోదర్ దంపతులు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పలువురు ఆలయ కమిటీ డైరెక్టర్లు బర్త్డే కేక్ కట్ చేయించి గజమాల, శాలువాకు ఘనంగా సన్మానించారు. అంతకన్నా ముందు చైర్మన్ దామోదర్ కుటుంబ సమేతంగా ఆదివరాహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏకబిల్వ మొక్కను నాటారు. జూలపల్లి మాజీ సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డిలు చైర్మన్ దామోదర్ ను జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు పిల్లి రాజు, భూస శ్రీనివాస్ గౌడ్, తీగల రాజయ్య, చాట్ల రాయమల్లు, అనవేన శ్యామల సది, కొంతం శ్రీనివాస్, ఆలయ సిబ్బంది కల్వల సంతోష్, మల్లేశం, దండే ప్రదీప్, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ ను దూషించిన బీఆర్ఎస్ నేతలకు యూత్ కాంగ్రెస్ స్ట్రాంగ్ వార్నింగ్! ఎమ్మెల్సీ తాతా మధు చిత్రపటానికి ఫినాయిల్ తో శుద్ధి



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ, దళిత బిడ్డ, రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులు తాతా మధు, హరీష్ రావు, కేటీఆర్ ల తీరును యూత్ కాంగ్రెస్ బోధన్ శాఖ నాయకులు తీవ్రంగా ఖండించారు. వారి నోటి దురుసును నిరసిస్తూ గురువారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల నోటిని ఫినాయిల్ తో కడిగి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం అవమానానికి గురైన దళిత సమాజానికి ప్రతీకగా, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో కడిగి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇది ఒక దళిత బిడ్డకు జరిగిన అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానం, ఆత్మగౌరవ పోరాటంతో తెచ్చుకున్న తెలంగాణలో దళితులను అవమానిస్తే యూత్ కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని, బీఆర్ఎస్ నాయకులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాగ్నేశ్, సాలూర మండల అధ్యక్షులు ప్రకాశ్ , ఎస్సీ సెల్ విఠల్, మధు, నాయకులు శ్రవణ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవ ర్యాలీ అండ్ సదస్సు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 జనంసాక్షి**

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ ర్యాలీని బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని అన్ని పీహెచ్ సి లు / యూపీహెచ్ సిలలో సమాజ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడమైనది. చేంజింగ్ ది నారెటివ్ ఆన్ సూసైడ్ ఆత్మహత్యలపై మన దృక్పథాన్ని మార్చుకుందాం అనే నినాదంతో యూపీహెచ్ సి గౌతమ్ నగర్ నందు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి . రాజశ్రీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాజశ్రీ మరియు జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డా . రవి తేజ మాట్లాడుతూ ఈ క్రింది విషయాలు తెలియ చేశారు.ఆత్మహత్యలపై ఉన్న నిశ్శబ్దం, అపోహలు మరియు స్టిగ్మా (కళంక భావన)ను తొలగించి, సమస్యలపై బహిరంగంగా మాట్లాడేలా ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి.బాధలో ఉన్న వ్యక్తిని తీర్పు ఇవ్వకుండా, విమర్శించకుండా, సానుభూతితో వినడం ఎంతో ముఖ్యమైనది.ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు, నిరాశ, ఒంటరితనం, తీవ్రమైన మానసిక ఒత్తిడి లేదా ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు కనిపించినప్పుడు వాటిని తీవ్రంగా పరిగణించి, సకాలంలో సహాయం అందించాలి.మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని నిందించకూడదు, అవమానించకూడదు, వివక్ష చూపకూడదు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనదని ప్రజలకు అవగాహన కల్పించాలి.

గర్భిణీ స్త్రీల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. తల్లి మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉంటే తల్లి మరియు పుట్టబోయే శిశువు ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుంది. అధిక ఒత్తిడి, ఆందోళన లేదా నిరాశ ఉన్నట్లయితే కుటుంబ సభ్యులు సహకరించి, అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణుల సలహా తీసుకునేలా చూడాలి. యుక్తవయస్కులు మరియు యువతలో అధిక మొబైల్/సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో తమ భావాలు, సమస్యలను స్వేచ్ఛగా పంచుకునే వాతావరణాన్ని కల్పించాలి.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ, వారిని మందలించడం కంటే వారితో మాట్లాడి, వినడం మరియు అర్థం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

కుటుంబాలు, స్నేహితులు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, సమాజం మరియు ఆరోగ్య సంస్థలు కలిసి పనిచేస్తే ఆత్మహత్యల నివారణలో మరింత సమర్థవంతమైన ఫలితాలు సాధించవచ్చు. ఆత్మహత్య ఆలోచనలు ఉన్న వ్యక్తిని ఒంటరిగా వదిలేయకుండా, వెంటనే కుటుంబ సభ్యులు/నమ్మకమైన వ్యక్తుల సహకారం తీసుకుని, అవసరమైన ఆరోగ్య సేవలకు తీసుకెళ్లాలి.మానసిక ఆరోగ్య సహాయం కోసం ఎవశ్రీవ -ఓంఔయా టోల్-ఫ్రీ నంబర్: 14416 ను ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియజేయాలి. ఈ సేవ 24/7 అందుబాటులో ఉంటుంది.ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలోని ప్రజలకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మహత్యల నివారణ మరియు సకాలంలో సహాయం పొందడం గురించి నిరంతరం అవగాహన కల్పించాలి. ఈ సందర్భంగా తెలిమానస్ 114416 కరపత్రాలను డిఎంహెచ్వో చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది మరియు ఆత్మహత్యల నివారణపై వైద్య సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

**మాట్లాడుదాం - విందాం - అర్థం చేసుకుందాం ? సహాయం చేద్దాం..**

ఒక వ్యక్తి తన సమస్యను మనతో పంచుకున్నప్పుడు మనం చూపించే ఒక్క సానుభూతి, ఒక్క శ్రద్ధ, ఒక్క సహాయక చర్య ఒక ప్రాణాన్ని కాపాడగలదు.

ఆత్మహత్యల నివారణ అవగాహన ఒక్కరోజుకే పరిమితం కాకుండా, ప్రతి రోజు కొనసాగాల్సిన అవసరం సామాజిక భాధ్యత అన్నారు.మనమందరం కలిసి ఆత్మహత్యలపై ఉన్న అపోహలను తొలగించి, సహాయం కోరడాన్ని ప్రోత్సహిద్దాం ? ప్రతి ప్రాణం విలువైనదే అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సికిందర్ నాయక్, పి ఓ ఎన్ సి డి పి . వెంకన్న, డి ఎం పి హెచ్ సైకియాట్రిస్ట్ రవితేజ , శిఖర, కావ్య , మైత్రి , భార్గవి , రూప , ఘనపూర్ వెంకటేష్ , కోఆర్డినేటర్ పి . వెంకటేశ్వర్ మరియు నిజామాబాద్ నగరంలోని అన్ని యూపీహెచ్ సి లకు సంబంధించిన సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ వాసికి బెంగళూరులో అరుదైన గౌరవం

**బాల్కొండ న్యూస్ 10 సెప్టెంబర్ (జనంసాక్షి)** బాల్కొండ మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మరౌతు నర్సింగ్ రావు కు బెంగళూరు లోని అక్కిపేట కు చెందిన ఆర్యా క్షత్రియ సంఘం వారు గురువారం రోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాపూర్వ అల్లకొండ ఖిల్లా చరిత్ర తో పాటు శ్రీ నిమిషంభిక దేవి చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరణ చేసారు. బి. ఆర్. నర్సింగ్ రావు రచించిన" అల్లకొండ - ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " పుస్తక రూపంలో తీసుక రావడం అభినంద నీయమని బెంగళూరు లోని ఆర్యా క్షత్రియ సంఘం అధ్యక్షులు ఈ. నాగరాజు అన్నారు. 2003 నుండి శ్రీ సోమ / ఆర్యా క్షత్రియుల స్థితి గతులతో పాటు క్షత్రియ కుల దైవం అయిన నిమిషంభిక దేవి చరిత్ర ను బి. ఆర్. నర్సింగ్ రావు రచించిన" అల్లకొండ - ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " పుస్తక రూపంలో తీసుక రావడం క్షత్రియ సమాజానికే గర్వ కారణమని అయన అభినందించారు.

**సృష్టి కంటే చరిత్ర గొప్పది**

సృష్టి కంటే చరిత్ర గొప్పదని పురాతన కట్టడాలను రక్షించు కొనే బాధ్యత సమాజం పై ఎంతో ఉందని అక్కిపేట లోని నిమిషంభిక దేవి ఆలయ అధ్యక్షులు కే.వెంకట సుబ్బా రాజు అన్నారు. ఆకాశంలో చుక్కలు వెలుస్తా యు సృష్టిలో ఒక కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయని - అలాగే గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశం లోని చుక్కలు రాలుతాయని " అలాగే సృష్టి లో కవులు రచయితలు ఉన్నంత కాలం కళాకారులు రచించిన చరిత్రలే భావి తరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచి పోతాయని సంగం ఉపాధ్యక్షులు వి. రంగ రాజు అభిప్రాయ పడ్డారు. అలాగే చరిత్ర కట్టడాలు అంత రించి పోవడానికి (04) ప్రధాన కారణాలని కార్యదర్శి యన్. జయ ప్రకాష్ రాజు , మాట్లా డుతూ వాటిలో 1). ఆయా ప్రాంతాల ప్రజలు చరిత్ర తెలుసుకోలేక పోవడం. 2). ప్రజల్లో ఐక్య మత్యం లేక పోవడం. 3). ఆయా ప్రాంతపు పూర్వ సాంకృతి, సానీప్ర దాయాలు వది లేయడం. 4). పూర్వ కట్టడాల రక్షణ కోసం ఆయా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు పురాతన కట్టడాల పున : నిర్మాణాలు చేయక పోవడనీ వల్లనే పూర్వ కట్టడాలు స్థితిలావస్థలో ఉన్నాయని అయన ఆవేదన వ్యక్తనీ చేసారు. ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శి ముక్త నాగ రాజు, మాట్లాడుతూ బెంగళూరు సమాజంతో 14-03- 2003 నుండి సత్ సంబంధాలు కలిగి ఉన్నారని బాల్కొండ లోని శ్రీ నిమిషంభ దేవి విగ్రగాన్ని 2003 లో బెంగళూరు సమాజానికి చెందిన వి. ఆంజ నేయ రాజు, ఆర్. విశ్వనాథ రాజు, కే.దేవరాజు, వి గోవింద రాజు, ఎస్.విజయ రాజు, జి.లక్ష్మణ రాజు, ఎస్. అశోక రాజు, సి.లక్ష్మణ రాజు నెత్రుత్వంలో ప్రతిస్థాపన విగ్రహాన్ని బహుకరించడం విశేషమని అన్నారు. ఆలయ కోశాధికారి వెంకట సుబ్బా వర్మ మాట్లాడుతూ నర్సింగ్ రావు వ్రాసిన పుస్తకంలో నిమిషంభ దేవి బెంగళూరు తో పాటు గంజామ్ పట్టణం సమీపంలోని కావేరి నది ప్రక్కన గల నిమిషంభిక దేవి ఆలయాల చరిత్రను వివరించారాని అన్నారు. అనంతరం బాల్కొండకు చెందిన బి



ఆర్. నర్సింగ్ రావు మాట్లా డుతూ బెంగళూరు సంగం మరియు ఆలయ కమిటీ ద్వారా నన్ను సన్మానించడం బెంగళూరు పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 2014 నుండి 2024 వరకు నిజామాబాదు లోని ప్రముఖ చరిత్ర కారులైన కందకుర్తి యాదవ రావు, సిద్ద సాయిరెడ్డి, కంకణాల రాజేశ్వర్ కలిసి చరిత్ర రాయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం లో బెంగుళూరు కు చెందిన జనార్ధన రాజు, ఎన్. జయ ప్రకాశ్ రాజు, మల్లికార్జున రాజు, వి. సుబ్రహ్మణ్యం, విజయరాజు, లోకేష్ రాజు, జాయింట్ సెక్రెటరీ మురళి కృష్ణ రాజు, ఇంటర్నల్ ఆడిటర్ బి. శివకుమార్ రాజు, రాంచెంద్ర రాజు, అశోక్ రాజు, దత్త రాజు, గీతాంజలి, వి. రాజు, జ్యోతి ప్రకాష్ రాజు, ఉమారత్నమ్మ ఆలయానికి చెందిన ఉపాధ్యక్షులు చెంద్ర ప్రకాష్ రాజు, బాల్కొండకు చెందిన బి. మణెమ్మ మాణీ రావు, బి. పావని సుధా పాల్గొన్నారు.



## బూజు పట్టిన కేకులు, బ్రెడ్లు..బేకరీకి తాళం..!

**లైసెన్స్ లేకుండానే నిర్వహణ.. తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన నిబంధనల ఉల్లంఘన..!**

**కమాన్‌పూర్, సెప్టెంబర్ 10, (జనంసాక్షి):** ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఆహార వ్యాపారంలో నిబంధనలు గాలికొదిలారా..? కమాన్‌పూర్ మండల కేంద్రంలోని రుచి బెంగళూరు బేకరీపై ఆహార భద్రత అధికారుల తనిఖీలు కలకలం రేపాయి. బేకరీలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్న సమాచారంతో పెద్దపల్లి జిల్లా ఆహార భద్రత అధికారి వి. అంకిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూజు పట్టిన కేకులు, బ్రెడ్లు గుర్తించినట్లు సమాచారం. వాటి నమూనాలను అధికారులు సేకరించారు. మరోవైపు బేకరీ నిర్వహణకు అవసరమైన ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్/లైసెన్స్ లేదని అధికారికంగా జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం?2006లోని సెక్షన్ 31ను ప్రస్తావిస్తూ, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్/రిజిస్ట్రేషన్ పొందే వరకు వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆహార భద్రత అధికారి ఆదేశించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బేకరీలు, హోటళ్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల అమలు ఎంతవరకు జరుగుతుందన్న ప్రశ్నలు ఈ ఘటనతో మరోసారి తెరపైకి వచ్చాయి. ప్రజలు తినే ఆహారం విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే ఆహార వ్యాపారాలపై అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. సేకరించిన ఆహార నమూనాల పరీక్షల ఫలితాలు, తదుపరి అధికారిక చర్యలపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 జనంసాక్షి :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అగ్నిమాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, సిబ్బంది సాత్విక్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామంచ స్వామి



**గన్నేరువరం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** గన్నేరువరం ఉప సర్పంచ్ రామంచ స్వామి ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. కరీంనగర్ పట్టణంలో గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుబత్తిని విజయకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని గన్నేరువరం ఉప సర్పంచ్ రామంచ స్వామికి అందజేశారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ స్వామి మాట్లాడుతూ.. ఉపసర్పంచ్ల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఉపసర్పంచ్‌కు న్యాయం జరిగేలా ఫోరం తరఫున నిరంతరం ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవీన్ గౌడ్, కార్యదర్శి రాజిరెడ్డి, అధికార ప్రతినిధి దుస్స కుమార్ పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి
- కందకుర్తి, యంచ పుష్కర ఘాట్ల వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 జనంసాక్షి :** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం జిల్లాలోని వివిధ పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ల వద్ద సదుపాయాల కల్పన కోసం అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. త్రివేణి సంగమ ప్రాంతం అయిన రెంజల్ మండలం కందకుర్తి వద్ద, నవీపేట మండలం యంచ వద్ద గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శంకుస్థాపనలు చేశారు. కందకుర్తి వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ. 6.05 కోట్ల అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ నిర్మాణానికి, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రూ. 3.90 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలకు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 5.00 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా యంచ వద్ద రూ. 2.15 కోట్ల నిధులతో పుష్కర ఘాట్, రూ. 70 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అట్టహాసంగా నిర్వహించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఒక్క కందకుర్తి పుష్కర క్షేత్రం వద్దనే అన్ని శాఖల పనులను కలుపుకుని సుమారు 30 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామని వివరించారు. భక్తుల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, సురక్షితమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు శ్రవణ్, వెంకట రమణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# దళిత స్పీకర్,పై అవమానకర వ్యాఖ్యలు చేయడం చేయమైన చర్య

## ధర్మ సమాజ్ పార్టీ తీవ్ర ఖండన



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసినట్లు వెలువడిన అవమానకర వ్యాఖ్యలను ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ మహారాజ్ తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో పార్టీల సిద్ధాంతాలు వేరు వేరు అయినా కానీ ,రాజకీయ విమర్శలు ఉన్నా కానీ, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని, గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు.పార్టీలు ఏవైనా కావచ్చు నాయకులు ఎవరైనా కావచ్చు కానీ అణగారిన వర్గాల ప్రజా ప్రతినిధులను అవమానపరిస్తే,దాన్ని ముందుగా ఖండించే గొంతు ధర్మ సమాజ్ పార్టీదేనని స్పష్టం చేశారు.ఇది ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా చేసే ప్రకటన కాదు.ఇది ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకంగా చేసే ప్రకటన కూడా కాదని స్పష్టం చేశారు.ఇది అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం చేసే స్పష్టమైన ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు.దళితుడిని, బహుజనుడిని, అణగారిన వర్గాలకు చెందిన వ్యక్తిని అవమానించే రాజకీయ సంస్కృతిని ఎవరు ప్రదర్శించినా ధర్మ సమాజ్ పార్టీ తీవ్రంగా ప్రశ్నిస్తుందని,

**ఎవరైనా తప్పు చేస్తే -తప్పు తప్పే**

ఎవరైనా అణగారిన వర్గాల గౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. డా. బీఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం మనకు సమానత్వం, గౌరవం, ఆత్మగౌరవంతో జీవించే హక్కును కల్పిం చింది. ఆ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత ఉందన్నారు. అణగారిన వర్గాల ఆత్మ గౌరవాణ్ణి కించపరిచి, అవమానిస్తే,ధర్మ సమాజ్ పార్టీ మౌనంగా చూసుకుంటూ ఉండదని, పార్టీ ఏదైనా కావచ్చు.. నాయకుడు ఎవరైనా కావచ్చు.. అణగారిన వర్గాలపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే ధర్మ సమాజ్ పార్టీ ముందుగా నిలబడి ఖండిస్తుందని ఆవు నూరి సతీష్ తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి - రజక సంఘం నేతల డిమాండ్



సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక సంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్, నాయకులు నిట్టూరి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలో గురువారం, చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి కార్యక్రమాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్, నాయకులునిట్టూరి అంజయ్య మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ 1895 లో తెలంగాలో వరంగల్ జిల్లా గుండ్రపత్తి గ్రామంలో జన్మించారు.ఆమె పేదరికం లో సాధారణ మహిళగా ఉన్నారు. అప్పుడు ఉన్న పెత్తందార్ల,యొక్క దౌర్జన్యానికి అక్కడున్న రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారు అప్పట్లో వెలమ దొర ఆమె భూమిని ఆక్రమించాడు ఐలమ్మ వెని తిరగకుండా పోరాటం చేసి తన భూమిని కాపాడుకుంటూ అక్కడున్న రైతాంగా ఆదర్శవంతరాలుగా నిలిచింది అప్పుడు ఒక మహిళ వచ్చి పోరాటం చేయడం అంటే ఆమె ధైర్యం స్ఫూర్తి పోరాటం అని సూక్తులు ఆయుధాలుగా చేసుకొని పోరాడిన వీర వనిత వీర మహిళ చాకలి ఐలమ్మ గారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి అణచవేత కోసం పోరాడైన యోధు రాలే ఈ చాకలి ఐలమ్మ గారు మరి ఆమె 1989 మరణించడం జరిగింది. మనం చూసుకుంటే రజకులు వీర మహిళలుగా అభివృద్ధి చెంది రజకుల పైన జరుగుతున్నటువంటి దాడులేవైతే ఉన్నాయో వాటిని ఖండించే విధంగా ఇలాంటి చాకలి ఐలమ్మ లాగా వీర మహిళలై ఒక చరిత్ర సృష్టించాలని రజక కులాన్ని చూస్తేనే మాట్లాడితేనే భయపడే ఒక ధైర్యాన్ని మన సోదరి సోదరీమణులకు ఉండాలని ప్రత్యర్థుడు ఎంత బలమైన వాడైనా కావచ్చు రజక అనే పదం వింటే వాడు వెన్నెల్లో వణుకు పుట్టేలాగా మన బిడ్డలు బావి భవిష్యత్తు తరాలకు ఒక చరిత్ర తిరగరాయాలని కోరారు.వీరనారి చాకలి ఐలమ్మ మా రజక కులాల్లో పుట్టడం మేము ఎంత గౌరవ పడుతున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు. నిట్టూరి రాజేశం,మాజీ పట్టణ అధ్యక్షులు నిట్టూరి మైసయ్య,నిట్టూరి అంజయ్య, కొత్తకొండ శ్రీనివాస్,నిట్టూరి దీపక్,నిట్టూరి కృష్ణ,తోటపల్లి సంతోష్,నిట్టూరు ఓదేలు, ఉప్పలపాటి మహేష్,మైలారం తిరుపతి,చాతల శివ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బాకం భరోసా

**- నేనున్నానంటూ హామీ - విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట**

**- విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేసిన కౌన్సిలర్ సాయికిరణ్**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు పెద్దపీట వేస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ స్పష్టం చేశారు. ఏ సమస్య ఉన్నా నేనున్నానంటూ హామీ ఇచ్చారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాల యూనిఫాంలను, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదేశాల మేరకు, మున్సిపల్,6వ వార్డు పరిధిలోని ఎం,పీ,పీ ఎస్,పాఠశాల విద్యార్థులకు 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై యూనిఫామ్ లు,పంపిణీ చేశారు.అనంతరం వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సాయి కిరణ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్,న్యాతరి దేవేందర్ కుమార్, అరేపల్లి కిరణ్, అరేపల్లి శ్రీను, అరేపల్లి హేమన్ రాజ్, కోట రాకేష్, కొండ్ర వినయ్, కొండ్ర ప్రణయ్, మామిడిపల్లి శ్రీకాంత్, స్టాలిన్, మెప్మా సిబ్బంది, సి ఓ స్వరూప, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు మాధవి, ఆర్ పి అంజలి, మంగ,ఫైమిదా బేగం,అంగన్వాడీ టీచర్ సరోజిని, ఉపాధ్యాయులు సతీష్,తదితరులు పాల్గొన్నారు.




# ఎనిమిదవ వార్డులో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- అడిగిన వెంటనే ట్రాన్స్ఫార్మర్,మంజూరు**

**- కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ చింతల రాజు**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 8 ,వ వార్డు మార్కండేయ కాలనీలో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉన్నందున స్థానిక కౌన్సిలర్ చింతల రాజు ఇట్టి సమస్యను 15 రోజుల క్రితం వార్డులో కరెంటు ఏఈ తో తిరిగి సమస్యను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, ఏ డి ఈ, ఏ ఈ,తో మాట్లాడి కరెంటు ట్రాన్స్ఫారం వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారని చింతల రాజు తెలిపారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించి, ట్రాన్స్ఫారం నిర్మాణం పూర్తి చేసి గురువారం,వార్డు ప్రజల సమక్షంలో100 కె.వి ట్రాన్స్ఫార్మర్ చింతల రాజు కరెంటు అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ చింతల రాజు, మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం చేపట్టిన 200 యూనిట్లు ఉచిత కరెంటును వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు, అడగగానే విద్యుత్ ట్రాన్స్ఫారమును మంజూరు చేయించిన ఎమ్మెల్యే విజయ రమణ రావుకు,వార్డ్ ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏ డి ఈ రామస్వామి , ఏ ఈ,కిషోర్, ఫోర్ మెన్ శంకర్, విద్యుత్ సిబ్బంది గంగరాజు, ప్రకాష్,ఇదయ్య వార్డు పెద్ద మనుషులు భీమయ్య,చింతల ధర్మయ్య,దున్నపోతుల పద్మ,రమేష్,జంపయ్య,వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 6వ వార్డులో ఎస్ ఐ ఆర్-2పై బా కం,ప్రత్యేక పర్యవేక్షణ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనం సాక్షి): మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఎస్ ఐ ఆర్-2 కార్యక్రమాన్ని 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ హాజరై ప్రత్యేకంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్-2 ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ న్యాతరిదేవేందర్ కుమార్, అరేపల్లి కిరణ్, అరేపల్లి శ్రీను, అరేపల్లి హేమన్ రాజ్, కోట రాకేష్, కొండ్ర వినయ్, కొండ్ర ప్రణయ్, మామిడిపల్లి శ్రీకాంత్,స్టాలిన్ పాల్గోనారు.

# పుట్టినరోజు .. దివ్యాంగుల పాఠశాలలో పండుగ వాతావరణం

**- ఆదర్శంగా నిలుస్తున్న కైర రమేష్ - దివ్యాంగులకు నాణ్యమైన భోజనం**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) : మండల కేంద్రంలోని, వికాస దివ్యాంగుల పునరావాస కేంద్రంలో గురువారం, ఒక హృదయపూర్వకమైన సేవా కార్యక్రమం జరిగింది.మండలంలోని అనుకూల గ్రామానికి చెందిన, కైర రమేష్ కుమారుడు, కైర విరహన్డ్ బిట్టు జన్మదినాన్ని పురస్కరించుకొని అక్కడి పిల్లలకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా వికాస కేంద్రంలోని దివ్యాంగ పిల్లల కోసం పిండి పదార్థాలతో కూడిన రుచికరమైన భోజనాన్ని వడ్డించారు.కూరగాయల అన్నం కూరలుచికెన్,అరటి పండ్లుమిఠాయిలు (స్వీట్స్)కైర విరహన్డ్ బిట్టు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల,మధ్య ఇలా అర్థవంతంగా పుట్టినరోజును జరుపుకోవడం నిజంగా అభినందనీయం.వీరిని,పలువురు అభినందించారు.



# అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి మరో అరుదైన ఘనత సాధించారు

## - పర్వత శిఖరంపై "(సే నాట్ టు డ్రగ్స్)" అనే బ్యానర్‌ను ప్రదర్శన

పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆలోచన మేరకు నిర్వహిస్తున్న యువశక్తి కార్యక్రమంలో భాగంగా యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. యువత పెద్ద సంఖ్యలో యూనిఫాం సర్వీసుల్లోకి వెళ్లేలా ప్రోత్సహించాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందనీ ఈ సందర్భంగా అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి సముద్ర మట్టానికి సుమారు 5,819 మీటర్ల ఎత్తులో ఉన్న రుద్రగైర పర్వత శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారు.ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన ఈ పర్వతారోహణ యాత్రలో భాగంగా, సెప్టెంబర్ 5వ తేదీన గంగోత్రి నుంచి భారతదేశానికి చెందిన తొమ్మిది మంది పర్వతారోహకులతో కలిసి ఆయన ప్రయాణం ప్రారంభించారు. సెప్టెంబర్ 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు సమిట్ క్యాంప్ నుంచి బయలుదేరిన లెంకల మహిపాల్ రెడ్డి, ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటూ రుద్రగైర పర్వత శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారు. ఈ సందర్భంగా పర్వత శిఖరంపై "సే నాట్ టు డ్రగ్స్ అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలనే బలమైన సందేశాన్ని సమాజానికి అందించాలనే ఉద్దేశంతో ఈ బ్యానర్‌ను పర్వత శిఖరంపై ఆవిష్కరించారు.ఈ సందేశాన్ని మరింత బలంగా యువతలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే మహిపాల్ రెడ్డి రుద్రగైర పర్వత శిఖరంపై "సే నాట్ టు డ్రగ్స్ బ్యానర్‌ను ప్రదర్శించారు.ఇదివరకే ఎన్నో పర్వతాలను విజయవంతంగా అధిరోహించిన లెంకల మహిపాల్ రెడ్డి, తాను అధిరోహించే ప్రతి పర్వత శిఖరంపై మాదక ద్రవ్యాలకు




వ్యతిరేకంగా అవగాహన కల్పించే బ్యానర్లను ప్రదర్శిస్తూ వస్తున్నారు. యువత మత్తు పదార్థాలకు లోనుకాకుండా, ఆరోగ్యకరమైన,లక్ష్యసాధనతో కూడిన జీవితాన్ని ఎంచుకోవాలనే సందేశాన్ని తన పర్వతారోహణల ద్వారా అందిస్తున్నారు. రుద్రగైర పర్వత శిఖరంపై(సే నాట్ టు డ్రగ్స్ బ్యానర్‌ను ప్రదర్శించడం ద్వారా లెంకల మహిపాల్ రెడ్డి మరోసారి తన సాహసంతో పాటు యువతలో సామాజిక చైతన్యం తీసుకురావాలనే తన సంకల్పాన్ని చాటిచెప్పారు.

### గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :




ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత ఉద్యమకారిణి, విస్నూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి అనే క్రూర భూస్వామి అరాచకాలకు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎదురు నిలిచిన వీర వనిత భూస్వాములు తన భూమినీ లాక్కోవడానికి ప్రయత్నించినప్పుడు తన కుటుంబ హక్కుల కోసం తను బెదరకుండా ధైర్యంగా ఎదుర్కొన్న వ్యక్తి ఆమె చూపిన తెగువ పోరాట పటిమ ఎందరో తెలంగాణ ప్రజలకు విప్లవ స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. విద్యార్థులు మీ హక్కులకు భంగం కలిగినప్పుడు ధైర్యంగా హక్కుల సాధనకై పోరాట ప్రతిమ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఏ సమద్ పాల్గొన్నారు.



# అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలపై దాడి, కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మచ్చ

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుంచే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివిధ అంశాలను తెరపైకి తీసుకువస్తోందని దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ నిరసన వ్యక్తం చేయడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు.అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం,భౌతికంగా దాడి చేయడం, మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా అనుచితంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు తమ ప్రజల సమస్యలను సభలో వినిపించే హక్కు ఉందని, ఆ హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.అదేవిధంగా, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి కొందరు కాంగ్రెస్ నాయకులు అనుచితంగా



వ్యవహరించడం, ఆయనకు హాని కలగాలని కోరుతూ నినాదాలు చేయడం అత్యం త హేయమైన చర్య అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానించడ ్మేనని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలను పక్కనపెట్టి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలకు తగిన గౌరవం ఇవ్వాలని దాసరి మనోహర్ రెడ్డి కోరారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్ లు,బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సన్నాహక భేటీ

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాతీయ,రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి.ఈ ఉత్సవాల నిర్వహణకై వ్యూహరచన చేసేందుకు ఈ నెల 11న శుక్రవారం పెద్దపల్లి కమాన్ రోడ్డులోని ప్రెస్ క్లబ్‌లో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు ప్రకటించారు.ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య పాల్గొని మాట్లాడుతూ స్వర్ణోత్సవ సన్నాహక సమావేశానికి జాతీయ,రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరవుతున్నారని తెలిపారు.జిల్లాలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా,మండల కమిటీల నాయకులు,ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,కవ్వంపల్లి సతీష్,పాల రాజేశం,జిల్లా కో-కన్వీనర్లు ఆకునూరి బాల అంకుష్,శనిగరపు పోచన్న,ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రం లో, మరియు కమన్ పూర్, గోదావరిఖని లో తనిఖీలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ ఆధ్వర్యంలో , పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన మరియు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా నేడు పెద్దపల్లి జిల్లాలోని పలు ఆహార వ్యాపార సంస్థలపై ఆహార భద్రత శాఖ సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. 1. రుద్ర బెంగళూరు బేకరీ, కమాన్‌పూర్,బ్రెడ్ తయారీలో పరిశుభ్రత పాటించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు బేకరీని తనిఖీ చేయగా, విక్రయానికి ఉంచిన బ్రెడ్‌పై ఫంగస్ పెరిగి ఉండటం గుర్తించబడింది. అదేవిధంగా, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం తప్పనిసరిగా పొందవలసిన ఎఫ్ ఎస్ ఎస్ ఐ. నమోదు/లైసెన్స్ లేకుండానే బేకరీ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దీంతో అవసరమైన (ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ) నమోదు/లైసెన్స్ పొందే వరకు మరియు ఆహార భద్రత నిబంధనలను పూర్తిగా పాటించే వరకు బేకరీ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. 2. జాయికా మండి రెస్టారెంట్, గోదావరిఖనిగత తనిఖీలో జారీ చేసిన ఆదేశాల అమలును పరిశీలించేందుకు ఫాలో-అప్ తనిఖీ నిర్వహించబడింది. తనిఖీలో కృత్రిమ ఆహార రంగుల వినియోగాన్ని నిలిపివేసినట్లు గుర్తించబడిందను అయితే, రెస్టారెంట్‌లో ఇంకా పచ్చి గుడ్లతో తయారు చేసిన మయోనైస్‌ను తయారు చేసి వినియోగిస్తున్నట్లు గుర్తించారు.

ఇది ప్రజారోగ్యానికి హానికరమయ్యే అవకాశం ఉన్నందున వంటగదిలో ఉన్న సుమారు 3 కిలోల పచ్చి గుడ్ల మయోనైస్‌ను అక్కడికక్కడే పారవేయించి, వెంటనే దాని తయారీ మరియు వినియోగాన్ని నిలిపివేయాలని ఆహార వ్యాపార నిర్వాహకుడిని ఆదేశించారు. నిబంధనలు పాటించని పక్షంలో తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని తెలిపారు.3. అక్షయ రెస్టారెంట్, గోదావరిఖని రెస్టారెంట్ అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో నిర్వహించబడుతున్నట్లు గుర్తించబడింది. డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోవడంతో వంటగదిలో నీరు నిల్వ ఉండటం, అధిక సంఖ్యలో ఈగలు సంచరించడం గమనించబడింది. వంట చేసే ప్రదేశం చుట్టూ కూడా నీరు నిల్వ ఉండటం వల్ల, వంంఖ్యంగా వర్షాకాలంలో ఆ ప్రాంతం కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం పరిశుభ్రత ప్రమాణాలను వెంటనే అమలు చేయాలని మరియు లోపాలను సరిదిద్దాలని ఆహార వ్యాపార నిర్వాహకుడిని ఆదేశించారు. సంబంధిత అమలు చర్యలు ప్రారంభించబడ్డాయి.ఆహార భద్రత నిబంధనలను ఉల్లంఘించే ఆహార వ్యాపార సంస్థలపై కఠినమైన



చర్యలు కొనసాగుతాయని ఆహార భద్రత శాఖ స్పష్టం చేసింది. ప్రజారోగ్య పరిరక్షణ మరియు వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా పెద్దపల్లి జిల్లాలో తనిఖీలు మరియు అమలు చర్యలు నిరంతరం కొనసాగుతాయి అన్నారు.



## సింగిల్ విండో డైరెక్టర్ రాజ్‌కుమార్‌కు ఘన సన్మానం

### సుందరగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం..

**చిగురుమామిడిసెప్టెంబర్ 10(జనంసాక్షి):**
మండల సహకార సంఘం నూతన కమిటీ నియామకంలో భాగంగా సుందరగిరి గ్రామం నుండి డైరెక్టర్‌గా శ్రీరామోజు రాజ్‌కుమార్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు అభిమానులు కప్పి రాజకుమార్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు,గ్రామ కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సుందరగిరి గ్రామంలోని శ్రీవెంకటేశ్వర ఆలయం ముందు శ్రీరామోజు రాజ్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, న్యాయవాది బాకం సంపత్,మాజీఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి రాజయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎనగందుల శివకుమార్,వార్డ్ మెంబర్ గిరబోయిన రవి,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కక్కెర్ల వెంకటేశ్వర్లు,ఆలయ కమిటీ డైరెక్టర్ జీల సంపత్,గందె రాజయ్య,నాంపల్లి ఎల్లయ్య, నాంపల్లి సురేష్,బట్టు శ్రీనివాస్,జేరుపోతుల శ్రీనివాస్,ఎనగందుల ప్రశాంత్, రాంపల్లి వెంకటచారి,పెసరు బాలయ్య,గండికోట చిన్న శీను,గండికోట రాయమల్లు, పెసరు శ్రీనివాస్,బాకం సదానందం,కాశబోయిన వీరయ్య,శ్రీరామోజు రాములు, ఎనగందుల యాదగిరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ నోటీస్ లకు స్పందించకుంటే..ఓటు గల్లంతు

### -ఆధారాలతో హాజరు కావాలి

### -రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్

**రామగిరి జనంసాక్షి :**
కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆర్ఆర్) ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్పందించాలని రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ సూచించారు. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో హియరింగ్‌కు హాజరు కావాలని కోరారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు తహసీల్దార్ పర్నంది సుమన్ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించే ఉద్దేశంతో నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి పేరు, ఓటరు పేరు, వయస్సు తదితర వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలను సమర్పించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. అలాగే 2002 నాటి ఓటరు జాబితాలో తమ కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు. నోటీసులకు స్పందించకుండా, నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత ఆధారాలు, అవసరమైన సర్టిఫికెట్లు, ఫారంతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. గ్రామసభలో ఓటర్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఓటరు వివరాల సవరణ, అవసరమైన ధ్రువపత్రాలు, హియరింగ్ ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్, జీపీఓ పెర్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, బత్తిని ప్రశాంత్, కలవేన రవి, నాయకులు సందేవేన కుమార్, ఇజ్జగిరి సంపత్, కొప్పూరి సురేష్, అమరగొండ శ్రీనివాస్, బోగే సతీష్, బెజ్జాల రాజయ్య, ముదుసు హరీష్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తారనే భయంతో తెల్లవారుజామున నాలుగు గంటలకి బిఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్ తరలించాలని బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ గాని,బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గాని,ఎమ్మెల్యే గాని ఎలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వకపోయినా బిఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన చేతకాక ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నొక్కడం అరెస్టు చేయడం పిరికిపంద చర్య అన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలకు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 100 వంద రోజులలో నెరవేరుస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి1000 రోజులు గడుస్తున్న నెరవేర్చక పోగా ప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్ నల్లగాశ హరీష్ తదితరులు పాల్గొన్నారు జై తెలంగాణ జై కేసీఆర్?




### ప్రారంభించిన మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్

**కథలాపూర్ 10 సెప్టెంబర్ (జనం సాక్షి )**
కథలాపూర్ మండల కేంద్రంలో పాఠశాల సమాఖ్య పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కథలాపూర్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం రోజు అండర్ 17 బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ మరియు వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలను కథలాపూర్ మండల ఎంఈఓ లోకిని శ్రీనివాస్ కథలాపూర్ హైస్కూల్ ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశం ప్రారంభించడం జరిగింది.

## కథలాపూర్ మండల స్థాయి పాఠశాల సమాఖ్య క్రీడాలు

ఈ పోటీలలో మండల స్థాయిలో సెలక్షన్ చేసి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు అని తెలుపారు తదితర క్రీడలు ఏదవిధంగా జరుగు తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల క్రీడా సమాఖ్య మండల కన్వీనర్ డా.వాసం నవీన్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు ధరందీప్ శశిధర్ మరియు మండల ఫిజికల్ డైరెక్టర్స్, మరియు పీఈటీలు పాల్గొన్నారు.





## ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంక్ క్యాంపస్ డ్రైవ్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10, ( జనం సాక్షి)**
ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిరుద్యోగ డిగ్రీ పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో ఐసీఐసీఐ బ్యాంక్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎన్ఐఐటీ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీ-ప్రాసెస్ మేనేజింగ్ డైరెక్టర్ కే. సతీష్ మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియలో సెల్ఫ్ ఇంట్రడక్షన్, ఆన్‌లైన్ పరీక్ష, గ్రూమింగ్ ప్రిపరేషన్, హెచ్ఆర్ రౌండ్ ఉంటాయని తెలిపారు. ఎంపికైన వారికి రెండు వారాల శిక్షణ అనంతరం ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని వివరించారు.
కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలో తరచూ జాబ్ మేళాలు, క్యాంపస్ నియామకాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని కెరీర్‌లో స్థిరపడాలని సూచించారు. టీఎన్‌కేపీ కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ కె. సుధాకర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హర్‌జ్యోత్ కౌర్ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ తదితర అంశాలపై సూచనలు చేశారు. సీనియర్ కౌన్సిలర్లు మనోజ్‌కుమార్, రాకేష్ నియామక ప్రక్రియపై అవగాహన కల్పించారు. డ్రైవ్‌లో 50 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులను దూషించడంలో కేసీఆర్ ప్రోత్సాహం

### పసుపు నీళ్లతో కడిగి దళిత సమాజంకు అవమానం

### పావని గౌడ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### టీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్

**ఎడపల్లి, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :**
తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రోత్సాహంతోనే దళితులపై చిన్నచూపు చూస్తూ దళితులు వెళ్లిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో కడిగి దళిత సమాజంను అవమాన పరిచిన పావని గౌడ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ డిమాండ్ చేశారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి, తెలంగాణ తల్లి సాకలి ఐలమ్మ వర్ధనీతి సందర్భంగా టీఎల్ఎఫ్ అధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి వద్ద తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు పావని గౌడ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ ఫామ్ హౌస్ ముందర దళితుల సంఘాలు అధ్వర్యంలో బీఆర్ఎస్ తాతా మధుసూదన్ స్పీకర్ ను అవమానిస్తూ దూషించిన ఘటనను నిరసిస్తూ కేసీఆర్ కు చావు-డప్పు కార్యక్రమంతో కేసీఆర్ ఫామ్ హౌస్ ముందర నిరసన ప్రదర్శన ఛేస్తే నేల మైల పడిందని బీఆర్ఎస్ నాయకులు పావని గౌడ్ అధ్వర్యంలో పసుపు నీళ్లతో కడిగి దళిత సమాజంను అవమానిస్తూ పావని గౌడ్ ధూషింఛడం అమానవీయ ఛర్య అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంత బరితెగించి దళితులను తిడుతుంటే దీంట్లో కేసీఆర్ ప్రోత్సాహం ఉందని, కేసీఆర్ దళిత వ్యతిరేకి అని పదే పదే నిరూపితం అవుతూనే ఉందన్నారు. కావున బీఆర్ఎస్ లో ఉన్న దళిత నాయకులు ఆ పార్టీని వీడి అంబేద్కర్ వారసులమని దళిత ఐక్యతను తెలుపాలని కోరారు. పావని గౌడ్ లాంటి మహిళలు బరితెగించి గడీల దొరలకు ఊడిగం ఛేయ్యడం అంటే దొరలను మట్టు బెట్టిన వీరులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సాకలి ఐలమ్మ పోరాటాలను అవమానింఛడ మేనని అన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహం సాక్షి ఈ బహుజన సమాజం గుర్తు చేస్తూ, దళిత వ్యతిరేకి పావని గౌడ్ బీఆర్ఎస్ నాయకులను వెంటనే రిమాండ్ కు పంపాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. దళితులను తాగుబోతులు అని అంటున్న హరీశ్ రావ్ పై ఛర్యలు తీసుకొని దళిత వ్యతిరేక భావజాలం గల కేసీఆర్ కుటుంబంను తెలంగాణ నుండి బహిష్కరింఛి రాష్ట్రంను కుల రహిత రాష్ట్రంగా నిర్మించాలని డల్లా సురేష్ మహాజన్ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎల్ఎఫ్ నాయకులు బుడ్డ పోశెట్టి, అభినవ్, సాయి చిరు, స్వామి, ఏవైఎస్ ఆధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షుడు నాగ రాజు, నరేందర్ ఎం. గంగారాం, జయరాం, గోపి, దళిత యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
గణేష్ ఉత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి గణేష్ మండపాన్ని, దానికి వెళ్లే మార్గాలను తనిఖీ చేయాలని టీజీఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ ఎస్ఈ ఏ. విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాల నిర్వాహకులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించి, భద్రతా పోస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.
కొత్త విద్యుత్ కనెక్షన్లకు రెండు, మూడు రోజుల్లో మీటర్లు ఏర్పాటు చేసి సర్వీసులు విడుదల చేయాలని, వ్యవసాయ కనెక్షన్లను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, విఫలమైన ట్రాన్స్‌ఫార్మర్లను శాఖ వాహనాల్లో తరలించాలని సూచించారు.
పెండింగ్‌లో ఉన్న కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వాట్సాప్ చాట్‌బాట్ 7901628348ను వినియోగదారులు ఉపయోగించుకునేలా ప్రచారం చేయాలని తెలిపారు. 1912కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. టీజీఎన్‌పీడీసీఎల్ అధికారికంగా 1912ను 24 గంటల విద్యుత్ ఫిర్యాదు సేవగా అందిస్తోంది. సమావేశంలో డీఈలు కే. ఉపేందర్, రాజం, లక్ష్మారెడ్డి, ఎం. తిరుపతి, చంద్రమౌళి, ఎస్ఏఓ రాజేంద్రప్రసాద్, ఏఏఓలు, ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.






## ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, జిల్లా 320ఉ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (సైన్స్ వింగ్)లో అవగాహన, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యంపై వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సెప్టెంబర్ 10ను ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంగా పాటిస్తారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ పొరండ్ల కిషన్ హాజరై విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నిపుణుల సహాయం పొందాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో వృక్షారోపణ నిర్వహించి, పునర్వినియోగ క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమ చైర్మన్ శ్రీనివాస్ శ్రీరాముల, కో-చైర్మన్ సింగమ రాజుతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, కార్యదర్శి బట్టు వినోద్ పటేల్, కోశాధికారి మేతుకు కె. చైతన్య, జాయింట్ సెక్రటరీ ఐతా సూరజ్, కోలా అన్నారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## వినాయక మండపాల్లో నిబంధనలు పాటించాలి

## సిరిసిల్ల డీఎస్పి నాగేంద్ర చారి

**ముస్తాబాద్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
వినాయక మండపాల్లో పోలీస్ నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలి సిరిసిల్ల డీఎస్పి నాగేంద్ర చారి కోరారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం వినాయక మండపాల నిర్వాహకులతో పోలీసులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డీఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు భద్రత శాంతి భద్రతలు దెబ్బ తినకుండా ఇతరులకు ఇబ్బందులు కలగకుండా డీ జే లు పెట్టకూడదు అన్నారు. వాటికి అనుమతులు లేదన్నారు. వినాయక మండపాలతో పాటు విద్యుత్తు ఏర్పాట్లలో రక్షణ చర్యలు తప్పకుండా చేపట్టాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించిన దానికి వినాయక మండపాలు నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మద్యం సేవించి అల్లారు సూచిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగ సమయంలో ఆత్మంత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి సేఫ్టీ లేకుండా కరెంటు వైర్లపై తీగలు తలగించవద్దు వినాయక మండపాల నిర్వాహకులకు ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే స్థానిక ఎస్సై కి సమాచారం అందించాలన్నారు. భక్తి పాటలు భజనలు చేసుకోవచ్చు , డీజేలు మాత్రం పెట్టరాదు అన్నారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సై జి జ్యోతి పోలీస్, ఎమ్మార్వో ఎండి ఫారుక్, ఎంపీడీవో లచ్చులు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచుల పురం అధ్యక్షులు చిగురు నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు 22 గ్రామాల వినాయకుని నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## వివిధ పంటలపై సాగు యాజమాన్య పద్ధతులు పై అవగాహన

**మల్యాల సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
మల్యాల మండలంలోని రాజరాం,నూకపల్లి, పోతారం గ్రామాలలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డా.ఎ.విజయ్ భాస్కర్ ఏ.వో.చంద్రదీపక్, డా.సాయినాథ్ వరి,ప్రత్తి,పసుపు,కంది మరియు మొక్కజొన్న విత్తిన పొలాలలో గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతులకు ఆయా పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులుపై అవగాహన కల్పించారు.వరి పొలములో కాలిబాటలు తీయడం ద్వారా చీడపీడల నియంత్రణ,కాండం తొలుచు పురుగు నివారణకు,పంట మార్పిడిని గురించి,పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు,మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు,పసుపు పంటలో ఆకుమచ్చ తెగులు నివారణకు మందులు వాడాలో రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసు,సర్పంచ్ గోదాదేవి,ఫ్యాక్స్ చైర్మెన్ గంగాధర్,రామారావు, నవీన్,శ్రీనివాస్,గంగారావు, రాజేష్,ఆదిరెడ్డి, తిరుపతి అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## వీణవంక అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు మినీ టిప్పర్లు పట్టివేత:ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక సెప్టెంబర్ 10(జనంసాక్షి)**
వీణవంక మండలంలోని నర్సింగపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు మినీ టిప్పర్లను వీణవంక పోలీసులు పట్టుకున్నారు.ఇట్టి టిప్పర్లు హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన టిప్పర్ల యజమానులపై, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వఅనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు మూడు మినీ టిప్పర్లను అదుపులోకి తీసుకుని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి,ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.అనంతరం అక్రమంగా ఇసుక,మట్టి,తరలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: గోదావరిఖని 2 టౌన్ పోలీసులు**

**యైటింక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**



8 ఇంక్లైన్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు తమ మండపాలకు సంబంధించిన వివరాలను తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీస్ శాఖ సూచించిన భద్రతా, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు లేదా ఇతర సందేహాల కోసం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

**సంప్రదించాల్సిన నంబర్:ఎన్. ప్రసాదరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెల్: 8712656520**

## సాతారంలో ఘనంగా ముగిసిన ఎస్ ఏ ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడా పోటీలు

**మల్లాపూర్, సెప్టెంబర్ 10:( జనం సాక్షి)**
మల్లాపూర్ మండల స్థాయి ఎస్ ఏ ఎఫ్ ఐ క్రీడా పోటీలు గురువారం సాతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పీహెచ్ఎస్) ఆవరణలో ఘనంగా ముగిసిన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు తదుపరి స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ క్రీడలు ఇంత ఘనంగా జరుగాడ్డానికి కారణమైన కొప్పెర ప్రమోద్-మనీషా, సుద్దాల నరేష్ - హరిప్రియలుసుకు ఈ ఆటల పోటీలకు ఆర్థిక సహకారం అందించి నందుకు వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు సమర్థవంతంగా చేపట్టారు. పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని నిర్వాహకులు ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ చంద్ర శేఖర్ రెడ్డి యన్ . శ్రీహరి, జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ సాతారం, కే . లక్ష్మణ్, జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ మొగిలిపెట్ , గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, పిఈటి లు ఎస్ జి ఎఫ్ ఐ మండల సెక్రటరీ వినోద్ క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ మాట్లాడుతూవిద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉప సర్పంచ్ బి జగన్ రెడ్డి , గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కటకం బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు జంగ దేవతి ముత్యం, చిన్నరాజం దేవక్క, గ్రామ అభివృ?ద్ధ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యకు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం

**- ఉచిత యూనిఫాం లను పంపిణీ చేసిన కౌన్సిలర్ చింతల రాజు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నిధులు కేటాయిస్తున్నారని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు స్పష్టం చేశారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వ పాఠశాల యూనిఫాంలను ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదేశాల మేరకు ,8వ వార్డు పరిధిలోని ఎంపీ,పీ ఎస్,పాఠశాలబి విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన, స్థానిక కౌన్సిలర్ చింతల రాజు పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణ సమైఖ్య సీఈవో స్వరూప సుల్తానాబాద్ టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు బండ మాధవి, ఆర్ పిలు చేపూరి రామ, ముంతాజ్, స్రవంతి బోగిరి విజయ్ కుమార్, పానాటి నరసయ్య,చింతల ధర్మయ్య, పర్వతం దేవ రాజు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డుల పంట

**- అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ**




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,వారి ప్రతిభను వెలికి తీయడంలో విశేష కృషి చేస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. పెద్దపల్లి జిల్లా ట్రాస్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నవ్య,విజయ, అక్షరలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ట్రాస్మ జిల్లా నాయకుల చేతుల మీదుగా వారికి పురస్కారాలు అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడంతో పాటు.. వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయడం వంటి సేవలను గుర్తించి వీరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయుల కృషికి లభించిన ఈ గుర్తింపు విద్యారంగంలో వారు అందిస్తున్న సేవలకు నిదర్శనమన్నారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న నవ్య, విజయ, అక్షరలను ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఉపాధ్యాయుల ప్రతిభకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని..ఇదే స్ఫూర్తితో మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని ఆకాంక్షించారు.అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.



## ఐతరాజుపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహకారం.సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
మండలంలోని,ఐత్ రాజు పల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యం లో చాకలి ఐలమ్మ 41,వ వర్ధంతి కార్యక్రమానికి సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ, అయిత్ రాజు పల్లి,గ్రామం లో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు, నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ,కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు వార్డ్ మెంబర్ పున్నం సాయి కుమార్,వైస్ ప్రెసిడెంట్ దురిశెట్టి రాజేశం,వార్డ్ మెంబర్స్ పున్నం రజిత- రాజు,న్యాతరి అరవింద్,అన్నం తిరుపతి రెడ్డి,ఎర్రం మల్లారెడ్డి,దాసరి నారాయణ రెడ్డి, నల్ల రవీందర్ రెడ్డి,మడ్డి సంపత్,రజక సంఘం సభ్యులు తరిగొప్పుల వెంకటయ్య,నేరెళ్ల వెంకటేశం పున్నం చంద్రయ్య,పున్నం శ్రీనివాస్,తరిగొప్పుల తిరుపతి,పున్నం సంపత్ కాల్వ రాజయ్య,తరిగొప్పుల పోచాలు,తరిగొప్పుల సంపత్,పున్నం సందీప్ ,దూర్శెట్టి రాకేష్,పున్నం అఖిల్ పాల్గొన్నారు.

**గర్రెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు కుందన్ కౌర్ కు డాక్టర్ రేట్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
మండలంలోని గర్రెపల్లి మోడల్ పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కుందన్ కౌర్ కు ఉస్మానియా విశ్వావిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేటును ప్రధానం చేసింది. డాక్టరేటు ప్రధానం చేసినందుకు గాను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.గోల్డీ బల్బీర్ కౌర్ డా.కుందన్ కౌర్ ను,ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొండయ్య,మధుకర్ లతో పాటు ఉపాద్యాయిని,ఉపాద్యాయులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

# వార్డు ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే మా లక్ష్యం

**కౌన్సిలర్ తొర్రి కొండ ప్రభాకర్ - 9వ వార్డులో ఉచిత ఆరోగ్య శిబిరం**



సుల్తానాబాద్,సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : తొమ్మిదవ వార్డు ప్రజల ఆరోగ్య భద్రత మా లక్ష్యమని 9వ వార్డు కౌన్సిలర్ తొర్రీ కొండ ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని 9వ వార్డు శ్రీరాంనగర్ గణేష్ మండపం వద్ద కౌన్సిలర్ తొ ర్రికొండ ప్రభాకర్ సూచనతో,ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర,వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి వార్డుప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలకు వివిధ రకాల పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రభాకర్, డాక్టర్ సింధుజ, ఏఎన్ఎం సరస్వతి, మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వార్డులో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించినందుకు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెంగాని శ్రీనివాస్, అసంపల్లి శంకర్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలకు మండపాలు సిద్ధం!!!

**- నిర్వాహకులు ఆకుల కరుణాకర్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని జవహర్ నగర్ లో భవాని యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఉత్సవాలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు భవాని యూత్ క్లబ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల కరుణాకర్ తెలిపారు.ఈనెల 14 నుండి 23, వరకు వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని, 9 రోజులు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి పదవరోజు ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని,ఉత్సవకమిటీ అధ్యక్షులు ఆకుల కరుణాకర్ కోరారు.

## వెలిచాల గ్రామ పంచాయతీకి ప్రతిష్టాత్మక 'ఐఎస్వో' గుర్తింపు

**- మంత్రి సీతక్క చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ వీర్ల నర్సింగరావు.. పాలకవర్గం**

**- అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కమిషనర్ దివ్య**

రామడుగు(జనంసాక్షి): రామడుగుగ్రామ పంచాయతీ పాలనలో పారదర్శకత, నాణ్యమైన ఈ-పంచాయతీ సేవలు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నందుకు గాను కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీకి అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు సంస్థ నుంచి ప్రతిష్టాత్మక ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ లభించింది. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా వెలిచాల గ్రామ పంచాయతీ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, పాలకవర్గ సభ్యులు ఈ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన డిజిటల్ సేవలు అందిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన వెలిచాల పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇతర పంచాయతీలు కూడా వెలిచాల గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని వెలిచాల గ్రామానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రామాణిక పరిపాలన, పౌర సంతృప్తిని పెంపొందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వెలిచాల పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.



# ఆందోళన వద్దు

**- శాస్త్రీయ పద్ధతులతో ఎల్ నినోను ఎదుర్కొందాం**

**- రసాయనాలు తగ్గించి నానో యూరియా వాడకాన్ని పెంచాలి**

**- ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి**



**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు లక్ష్మీపురంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ వేములవాడ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు పలు కీలకమైన విషయాలపై అవగాహన కల్పించారు.

ప్రస్తుతం వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ముఖ్యంగా ప్రధాన పంటలైన వరి, పత్తి పంటల్లో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను, వివిధ రకాల చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను తెలియజేశారు. రసాయన ఎరువుల పరిమితి దాటిన వాడకం వల్ల నేల సారం దెబ్బతింటుందని హెచ్చరిస్తూ, యూరియాను సక్రమంగా వినియోగించాలని ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడకం పెంచాల్సిన ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. వ రైతులు సాంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, శాస్త్రీయ సాగు విధానాలను అలవాటు చేసుకున్నప్పుడే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందన్నారు. యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగం వల్ల పంటలకు ఎక్కువ మేలు జరుగుతుందని, ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు.

అలాగే వ్యవసాయ రంగంలో ప్రస్తుతం కూలీల లభ్యత తగ్గిపోతున్న దృష్ట్యా, రైతులు యంత్ర పరికరాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం అనేక రకాల యంత్రాలపై భారీ సబ్సిడీలను అందిస్తోందని, ఈ అవకాశాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పిలుపునిచ్చారు. పంటల సాగులో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్వీకే జిల్లా కోఆర్డినేటర్ సాయి కుమార్, వేములవాడ ఎంఏఓ సాయి కిరణ్, వెటర్నరీ డాక్టర్ రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు అంజయ్య, స్థానిక కౌన్సిలర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.